ప్రజాశక్తి

బుధవారం 13 నవంబర్ 2024

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

ఉత్తరాంధ్రపై చిన్నచూపు

◆ సుజల స్రవంతికి నామమాత్రపు నిధులు

◆ రూ.17,050.20 కోట్ల విలువైన ప్రాజెక్టుకు బడ్జెట్‌లో రూ.63.21 కోట్లే కేటాయింపు

సుజల స్రవంతి ఫేజ్ 1 పనుల శంకుస్థాపన కార్యక్రమంలో చంద్రబాబు (ఫైల్ ఫొటో)

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

ప్రభుత్వాలకు ఉత్తరాంధ్రపై చిన్నచూపు పోలేదు. ఎంత కేటాయించినా ఆ ప్రాంత మంత్రులు, ఎమ్మెల్యేలు ఇదే ఎక్కువని ముచ్చటపడతారనేమో... రూ.17 వేల కోట్ల విలువైన బాబూజగ్జీవన్‌రామ్ ఉత్తరాంధ్ర సుజల స్రవంతి (బిజెఆర్‌యుఎస్ఎస్)కి కూటమి ప్రభుత్వం తన తొలి బడ్జెట్‌లో రూ.63.21 కోట్లు మాత్రమే కేటాయించింది. రాష్ట్రంలో అత్యధిక మంది ఎమ్మెల్యేలను గెలిపించిన ఉత్తరాంధ్రను తానెప్పుడూ మర్చిపోనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెబుతూనే ఉత్తరాంధ్రకు వెన్నుముక వంటి సుజల స్రవంతిని విస్మరించారు.

ఉమ్మడి విశాఖ పట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో మెట్ట ప్రాంతంలోని ఎనిమిది లక్షల ఎకరాలకు సాగునీటి వసతి, 48 మండలాలు 1037 గ్రామాల్లో 30 లక్షల మందికి తాగునీటి సౌకర్యం, విశాఖ నగర ప్రజలకు, పరిశ్రమలకు నీటిని సరఫరాచేసే సామర్థ్యం కలిగిన బిజెఆర్‌యుఎస్ఎస్ ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేసి దశాబ్దమున్నరైనా ఈనాటికీ ఒక్కడుగూ ముందుకుపడలేదు. రూ.7,214 కోట్ల విలువైన బిజెఆర్‌యుఎస్ఎస్ పనులకు 2009 ఫిబ్రవరి 21న నాటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి సబ్బవరంలో శంకుస్థాపన చేశారు. 2018 నవంబరు 15న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ.2022 కోట్లతో తొలిదశ పనులకు శంకుస్థాపన చేసి 1.30 లక్షల ఎకరాలకు సాగునీటి సౌకర్యం కల్పిస్తామన్నారు. బిజెఆర్‌యుఎస్ఎస్ పూర్తయితే ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో 3.25 లక్షల ఎకరాల మెట్ట భూములకు సాగునీరు లభించనుంది. తొలిదశ పనులు పూర్తయితే 1.30 లక్షల ఎకరాలకు సాగునీరు సౌకర్యం లభిస్తుందని జిల్లా ప్రజలు ఆశపడ్డారు. నిధులు ఇవ్వకపోవడంతో ఆ ఆశ నెరవేరలేదు. తరువాత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఫేజ్-1, ఫేజ్-2లో నాలుగు ప్యాకేజీల కింద బిజెఆర్‌యుఎస్ఎస్ పనులు పూర్తిచేస్తామని 2021లో హామీ ఇచ్చి నిధులు విడుదల చేయలేదు. 2024 మే నాటికి బిజెఆర్‌యుఎస్ఎస్ భూ సేకరణ పూర్తిచేయాలని గడువు విధించి నిధులు కేటాయించలేదు.

వాస్తవానికి బిజెఆర్‌యుఎస్ఎస్ ప్రాజెక్టు ప్రధాన కాలువ పనులకు 16,043 ఎకరాల భూమి సేకరించాల్సివుంది. అధికారుల అంచనా ప్రకారం ఈ భూ సేకరణకు మిగతా 2లో..

స్వాట్ దళాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న ఎస్‌పి తుహిన్ సిన్హా

కార్మిక ఆందోళనలే లక్ష్యంగా ప్రత్యేక పోలీసు దళం

అనకాపల్లి జిల్లాలో స్వాట్ ఏర్పాటు వార్త మెయిన్‌లో..

విదేశీ మద్యం పట్టివేత

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖ నగరంలో గుట్టు చప్పుడు కాకుండా విదేశీ మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఉదయం వెంకోజీపాలెం వద్ద ఉన్న మహారాణిపేట సర్కిల్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి.ఈశ్వరరావు ఆ వివరాలను తెలియజేశారు. ముందస్తు సమాచారం మేరకు మిగతా 2లో..

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి విజయగౌరి ప్రచారం

▶ వార్త 3లో..

మద్యం బెల్ట్ షాపులను నివారించాలి

▶ వార్త 4లో..

ఉపాధి హామీ పనులు ప్రారంభించాలి

▶ వార్త 5లో..

అందెశ్రీ, ఖదీర్‌లకు లోక్‌నాయక్ పురస్కారం

వివరాలు వెల్లడిస్తున్న యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : లోక్‌నాయక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 20 ఏళ్లుగా నందమూరి తారక రామారావు, హరి వంశరాయ బచ్చన్‌ల వర్ధంతిని పురస్కరించుకొని అందిస్తున్న లోక్‌నాయక్ పురస్కారాలను పద్మశ్రీ అవార్డు గ్రహీత ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ మంగళవారం ప్రకటించారు. ఆంధ్ర యూనివర్సిటీలోని హిందీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది పురస్కారానికి ప్రముఖ డప్పు కళాకారులు అందే ఎల్లయ్య (అందెశ్రీ)ని, ముస్లిం మైనార్టీవాద కవి ఖదీర్ మోహియుద్దీన్‌ను ఎంపిక చేశామని, వారికి రెండు లక్షల నగదు బహుమతిని, పురస్కారాన్ని అందజేస్తామని తెలిపారు. సమాజ సేవ విభాగంలో కృష్ణా జిల్లా చల్లపల్లికి చెందిన డాక్టర్ డిఆర్‌కె.ప్రసాద్, పద్మావతి దంపతులకు లోక్‌నాయక్ పురస్కారంతో పాటు లక్ష రూపాయల నగదు బహుమతి అందించనున్నట్టు వెల్లడించారు. జీవన సాఫల్య పురస్కారాన్ని వైద్య, సినీ రంగంలో అనేక సేవలు అందిస్తున్న డాక్టర్ హరినాథ్ పొలిచర్లకు అందిస్తున్నామన్నారు. జనవరి 18వ తేదీన విశాఖ వేదికగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డితో పాటు ప్రముఖ నటులు బ్రహ్మానందం, ప్రముఖ సినీ నిర్మాత అశ్వినీదత్, ప్రముఖ నిర్మాత, దర్శకుడు వైవిఎస్.చౌదరి తదితరులు హాజరవుతారని వెల్లడించారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై 26న నిరసన

ర్యాలీ, సభ జయప్రదానికి అఖిలపక్ష కార్మిక సంఘాల పిలుపు

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : కేంద్రంలో మోడీ నాయకత్వాన ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 26న అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో విశాఖ నగరంలో ప్రదర్శన, సభ నిర్వహిస్తున్నట్లు అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు తెలిపారు. మంగళవారం జగదాంబ దారి సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. సిఎఫ్‌టియుఐ జాతీయ అధ్యక్షులు ఎన్.కనకారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జివిఎస్‌కె.అచ్యుతరావు, ఐఎన్‌టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి భోగవిల్లి నాగభూషణం మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తరువాత తన మెజార్టీ తగ్గినా తన కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేయడంలో మాత్రం దూకుడు పెంచిందన్నారు. దానిలో భాగంగా విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను నిర్వీర్యం చేసే విధంగా కుట్రలు పన్నుతోందన్నారు. పోరాటాలతో ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకుంటామని తెలిపారు. కార్మికులకు నష్టం చేస్తున్నటువంటి నాలుగు లేబర్ కోడ్స్‌ను తక్షణమే రద్దు చేయాలని, కార్మికులకు కనీసవేతనం రూ. 26 వేలు తక్కువ లేకుండా చెల్లించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులను మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

ఉత్తరాంధ్రపై చిన్నచూపు

రూ.2,149.67 కోట్లు అవసరం కానుంది. అనకాపల్లి బిజెఆర్‌యుఎస్ఎస్ ప్రాజెక్టు భూసేకరణ విభాగపు అధికారులు 1205 ఎకరాలకు ప్రైమరీ భూ సేకరణ నోటిఫికేషన్ జారీచేశారు. గడువులోపు తుది నోటిఫికేషన్ జారీ చేయకపోవడంతో ప్రైమరీ భూ సేకరణ నోటిఫికేషన్ రద్దయింది. దీంతో ప్రభుత్వానికి గతంలో సుమారు ఎనిమిది కోట్లు వృథా అయింది.

రూ.17,050.20 కోట్ల విలువైన బిజెఆర్‌యుఎస్ఎస్‌కు ప్రభుత్వ కేటాయింపులు

సంవత్సరం	కేటాయింపులు (కోట్లలో)
2019-20	170.06
2020-21	107.96
2021-22	79.95
2022-23	297.50
2023-24	141.79
2024-25	63.25

ప్రాజెక్టు పూర్తయితే సాగునీటి వసతి (ఎకరాల్లో)

విశాఖపట్నం జిల్లా	3.21 లక్షలు
విజయనగరం జిల్లా	3.94 లక్షలు
శ్రీకాకుళం జిల్లా	0.85 లక్షలు
మొత్తం	**8.00 లక్షలు**

తొలినుంచీ అంతే..

2009 ఫిబ్రవరి 21న శంకుస్థాపన చేసినప్పటి నుంచి 2024-25 బడ్జెట్‌లో కూటమి ప్రభుత్వం చేసిన కేటాయింపుల వరకు ఏ ప్రభుత్వమూ బిజెఆర్‌యుఎస్ఎస్ ప్రాజెక్టు పనులు జరిగేలా నిధులు కేటాయించి విడుదల చేయలేదు. చివరకు కేటాయించిన నిధులు కూడా ఇవ్వలేదు. సకాలంలో ప్రాజెక్టు పనులు పూర్తిచేయకపోవడంతో ప్రాజెక్టు వ్యయ అంచనా విలువ రూ.7,214 నుంచి రూ.17,050.20 కోట్లకు పెరిగింది.

ప్రజా వ్యతిరేక విధానాలపై 26న నిరసన

రెగ్యులర్ చేయాలని, స్కీం వర్కర్లు, అసంఘటిత రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, ఇపిఎస్ పెన్షన్‌దారులకు కనీస పెన్షన్ రూ.9 వేలు ఇవ్వాలని, రైతుల పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 26న ఈ ప్రదర్శన, సభ జరుగుతాయన్నారు. ఆ రోజు ఉదయం 10 గంటలకు దొండపర్తి రైల్వే డిఆర్ఎం ఆఫీస్ నుంచి నిరసన ప్రదర్శన ప్రారంభమై జివిఎంసి గాంధీ విగ్రహం వరకూ సాగుతుందన్నారు. సమావేశంలో ఎఐటియుసి జిల్లా కార్యదర్శి కె.శంకరరావు, ఐఎఫ్‌టియు నాయకులు తిరుపతిరావు, ఎపిఎఫ్‌టియు నాయకులు దేవా, సిఐటియు జిల్లా కార్యదర్శులు బి.జగన్, ఎం.సుబ్బారావు పాల్గొన్నారు.

విదేశీ మద్యం పట్టివేత

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు అల్లిపురం సమీపంలోని అచ్చియమ్మపేటలోగల ఒక ఇంటిలో సోదాలు నిర్వహించి సుమారు నాలుగు లక్షల మార్కెట్ విలువగల గోవా మద్యం 21 బాటిళ్లు, కర్ణాటక మద్యం 7 బాటిళ్లు, తెలంగాణ మద్యం 18 బాటిళ్లు, ఢిల్లీ మద్యం 4 బాటిళ్లు, విదేశీ మద్యం 18 బాటిళ్లు, డిఫెన్స్ మద్యం 7 బాటిళ్లుకలుపుకొని 75 బాటిళ్ల ను స్వాధీనం చేసుకున్నారన్నారు. వాటిని విక్రయిస్తున్న నానబెల్లి గణేశ్వరరావును అరెస్టు చేసి విచారణ చేపట్టగా తన మేనల్లుడు లక్ష్మణ్ అవినాష్ వివిధ రాష్ట్రాలకు వెళ్లినప్పుడు అతని ద్వారా వాటిని తెప్పించినట్టు ఒప్పుకున్నాడన్నారు. మరింతలోతుగా విచారణ సాగిస్తామన్నారు. సమావేశంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మహారాణిపేట ఇన్‌స్పెక్టర్ జగదీశ్వరరావు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల నిరసన

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలంటూ ఎపి ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వామనమూర్తి ఆధ్వర్యాన మంగళవారం జివిఎంసి గాంధీ విగ్రహం ఎదురుగా ఆటో డ్రైవర్లు నిరసన తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పడాల గోవింద్ పాల్గొన్నారు.

14 నుంచి పుస్తక మహోత్సవం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్. : విశాలాంధ్ర బుక్ హౌస్ ఆధ్వర్యంలో 23వ విశాఖ పుస్తక మహోత్సవాన్ని ఈ నెల 14 నుంచి డిసెంబర్ 10 వరకు టర్నర్ సత్రంలో నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రాం కన్వీనర్, సిపిఐ జిల్లా కార్యదర్శి మరుపల్లి పైడిరాజు తెలియజేశారు. మంగళవారం టర్నర్ సత్రం పుస్తక మహోత్సవ ప్రాంగణంలో మీడియాకు ఆ వివరాలు తెలిపారు.

ఉక్కు కార్మికులపై కక్ష సాధింపు చర్యలు తగవు

దీక్షల్లో కూర్చున్న స్టీల్ సిఐటియు నాయకులు

ప్రజాశక్తి - ఉక్కునగరం : ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్న స్టీల్‌ప్లాంట్ కార్మికులపై కక్ష సాధింపు చర్యలు తగవని స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఉపాధ్యక్షులు గంగాధర్ అన్నారు. కార్మికులకు నెలనెలా జీతాలు చెల్లించడంలో యాజమాన్యం విఫలమైందని విమర్శించారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో కూర్మన్నపాలెం కూడలిలో తలపెట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారానికి 1370వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో సిఐటియు నాయకులు, ఉక్కు కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారాన్ని పూర్తి ఉత్పత్తి సామర్థ్యంతో నడపాలని కార్మికులు కోరుతుంటే స్టీల్ యాజమాన్యం, ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు ప్లాంట్‌ను కట్టబెట్టేందుకు కుట్రలు చేస్తున్నాయన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు సొంత గనులు కేటాయించకుండా ప్రైవేట్ ఉక్కు పరిశ్రమలకు గనుల కేటాయింపులో అంతరార్థం ఏమిటని ప్రశ్నించారు. గత పదేళ్ల కాలంలో కేంద్రంలోని బిజెపి ఒక్క ప్రభుత్వ రంగ పరిశ్రమను కూడా నిర్మించలేదన్నారు. ఉన్న పరిశ్రమలను కూడా ప్రైవేటీకరణ చేయడానికి పూనుకోవడం దుర్మార్గమన్నారు. సంఘం కార్యదర్శి భానుమూర్తి మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్‌ను కావాలనే నష్టాల్లోకి నెడుతున్నారన్నారు. దీక్షల్లో సోమునాయుడు, వేణుగోపాల్, పుల్లారావు, వీరబాబు, సంజీవరావు పాల్గొన్నారు.

గంగకు నష్టపరిహారం చెల్లించాలి : ఐద్వా

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఇటీవల పోలీసుల దాడిలో తీవ్రంగా గాయపడిన ఇంటి పనిమనిషి గంగకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని ఐద్వా జిల్లా అధ్యక్షులు బి.పద్మ డిమాండ్ చేశారు. గంగ పట్ల అమానుషంగా వ్యవహరించి, చిత్రహింసలు పెట్టి, ఎంవిపి పోలీస్ స్టేషన్‌లోనే కాలు విరగ్గొట్టిన ఘటనపై వెంటనే మానవ హక్కుల కమిషన్, హోం శాఖ మంత్రి అనిత స్పందించాలని కోరారు. మంగళవారం బాధితురాలు గంగను పద్మతో పాటు సంఘం జిల్లా నాయకులు కె.అనురాధ, ఆర్.భవాని పరామర్శించారు. ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ విశాఖపట్నంలో పోలీస్ రాజ్యం నడుస్తో ందన్నారు. ఇంటి పనివారల రక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చట్టం తేవాలని డిమాండ్ చేశారు.

కెజిహెచ్‌లో కేన్సర్ స్క్రీనింగ్ చర్యలు ప్రారంభం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఈ నెల 14 నుంచి ప్రారంభం కానున్న ఎన్‌సిడి 3.0 సమగ్ర కేన్సర్ స్క్రీనింగ్ ప్రోగ్రాంలో గుర్తించబడిన అనుమానితులకు నిర్ధారణ పరీక్షలు నిర్వహించడానికి ప్రివెంటివ్ అంకాలజీ ఒపి నెంబర్ 40ని కెజిహెచ్ సిఎస్ఆర్ బ్లాక్‌లో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.శివానంద, ఆంధ్ర మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.బుచ్చిరాజు మంగళవారం ప్రారంభించారు. ఈ ఒపి ప్రతి మంగళ, గురువారాలలో నిర్వహించబడుతుందని ఈ సందర్భంగా తెలిపారు.

ఉచిత ఇసుక అందివ్వాలి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా ఉచిత ఇసుకను అందుబాటులోకి తెచ్చి భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు కె.నరసింగరావు కోరారు. మంగళవారం సింగ్ హోటల్ జంక్షన్ వద్ద భవన నిర్మాణ కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక లభించని కారణంగా భవన నిర్మాణ కార్మికులకు సరైన పని దొరకడం లేదన్నారు. కార్యక్రమంలో సింగ్ హోటల్ జంక్షన్ భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు సిమ్మ నాయుడు, జనార్ధనరావు, బుజ్జి, శ్రీను, నాయుడు, దుర్గ, పార్వతి, లక్ష్మి పాల్గొన్నారు.

సెవెన్ హిల్స్ హౌస్ కీపింగ్ వర్కర్లను కొనసాగించాలి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : సెవెన్ హిల్స్ ఆసుపత్రిలో పనిచేస్తున్న 36 మంది హౌస్ కీపింగ్ కార్మికులను అక్రమంగా తొలగించడం సరికాదని, వారందరినీ కొనసాగించాలని సిఐటియు జగదాంబ జోన్ ప్రధాన కార్యదర్శి కెవిపి.చంద్రమౌళి డిమాండ్ చేశారు. మంగళవారం సాయంత్రం సెవెన్ హిల్స్ ఆసుపత్రి ఎదుట హౌస్ కీపింగ్ కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి నష్టాలు వస్తున్నాయని చెప్పి, గత కొన్ని దశాబ్దాలుగా పనిచేస్తున్న కార్మికులను తొలగించడం సరికాదన్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన అనకాపల్లి జిల్లా, నర్సీపట్నం మండలం, నర్సీపట్నం మున్సిపాలిటీ 8వ వార్డు నివాసి **రాజపాత్రుని (లేటు) శ్యాంసుందర్ పాత్రో గారి భార్య రాజపాత్రుని లక్ష్మి** తన ఇంటి తాలూకా క్రయ దస్తావేజులు ఒరిజినల్ డాక్యుమెంట్లు నంబరు 1811/1982 ఇటీవల నేను ఇల్లు మార్పు చేస్తుండగా సదరు దస్తావేజులు పోయినవి.
కావున సదరు డాక్యుమెంటు ఎవరికి దొరికినను, ఆచూకీ తెలిపినను, నాకు అందజేయవలసిందిగా ఈ బహిరంగ ప్రకటన ద్వారా యావన్మందికి కోరడమైనది. సదరు డాక్యుమెంటు తెచ్చిఇచ్చిన వారికి విలువైన బహుమతి ఇవ్వబడును.

నర్సీపట్నం **తే: 12-11-2024**

శ్రీమతి జి.ఎ. మంగ, అడ్వకేట్,
8వ వార్డు, రామారావుపేట,
నర్సీపట్నం-533116, సెల్ 9603369343

In the Honorable Court of the Additional Senior Civil Judge (Fast Track Court) At Anakapalle.
I.A.88 of 2022 in O.S.9 of 98.

Between:-
K.Atchayyanaidu (died) and others. **...Plaintiffs.**
And:-
K.Suryanarayana (died) and others. **...Defendants.**

I.A.Notice

R 29. Darimireddy Sanyasamma W/o Konda, Hindu, aged 34 years, Nittalapalem, H/o Dosuru
R 32. Masavarapu Raghava Alias Rachapalli s/o not known, aged 65 years, Hindu, Near B.Pump, Electrical Sub-station, Autonagar, D-Block, Sreeram Nagar, Gajuwaka.
R 33. Do.Apparao, s/o Raghava @ Rachapalli, 23 years, do.
R 46. Arnipalli Suseela, C/o Ramana, Q. No. B 1/7, Scindia New Colony, Gandhigram, Visakhapatnam-5.

The Petitioners have filed the above petition for passing of final decree in terms of the Preliminary decree and the above petition stands posted to **dt.25-11-2024** for your appearance. Hence you are here by directed to appear either personally or through your counsel on that day before the above court, and if you fail to appear on or before **10.30 A.M. on DT.25-11-2024** the matter will be proceeded in your absence.

P.A.NARASIMHAM,
Advocate, Anakapalle.
Cell: 94400 25466.

మహారాజశ్రీ కొవ్వూరు జిల్లా జడ్జి వారి కోర్టులో(మోటార్ ఆక్సిడెంట్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్) కొవ్వూరు
MVOP.No.50/2022

బిట్విన్:
శ్రీ బండ్రెడ్డి అంజలీ దేవి **...పిటిషనర్**

మరియు

శ్రీ భలివాడ శ్రీనివాసరావు, తండ్రి తవితబాబు, ప్లాట్ నెంబర్ 403,బృందావనం హైట్స్, సుజాత నగర్, పెందుర్తి దగ్గర, విశాకపట్నం జిల్లా. **...2వ రెస్పాండెంట్**

పై నెంబర్ దావాలో మీకు కోర్టు ద్వారా మరియు రిజిస్టర్ పోస్ట్ ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపించినను మీరు బుద్ధి పూర్వకంగా తీసుకొనకుండా నిలువరించు చున్నందున, శ్రీ కోర్టు వారు సబ్ స్టిట్యూట్ సర్వీసు ద్వారా ఆర్డర్ వేసినందున పై నెంబర్ పిటిషన్ లో మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల మీరు ది.**25-11-2024** తేదిన ఉదయం గం **10.30** ని॥లకు పై కోర్ట్ వారి ఎదుట హాజరయి తెలియజేసుకొనవలెను. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించడమగునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

వై. ప్రకాశరావు
కొవ్వూరు అడ్వకేట్, కొవ్వూరు
తేది.12-11-2024 తూర్పుగోదావరిజిల్లా

IN THE HON'BLE COURT OF VII ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S.393/2023

Between:
Sri P.S.S.P.H. Prasad (being rep. by GPA Holder Smt. K.R. Geetha Rani) ...Plaintiff
And:
Sri V. Raju & 2 others ...Defendant

SUMMONS

To,
3rd Defendant:
Datla Venkata Varaha Appala Narasimha Raju,
S/o. late J.J. Rama Chandra Raju, Hindu, aged 64 years, Raj Paradise Apartments, Flat No. B-4, Narasimha Nagar, New Raithu Bazar, Visakhapatnam-16.

Please take notice that the above named plaintiff has filed the above suit against you for declaration and for granting permanent injunction order in favour of the plaintiff and their men and agents for ever interfering with peaceful possession of and enjoyment of the plaintiff over the suit schedule property in any manner. You are hereby order summons to you to appear in the above Court in person or through a pleader duly instructed, and the matter stands posted to **06-12-2024** at **10.30A.M.,** for your appearance, in default of your appearance on that day the suit will be heard and determined in your absence, exparte as per law.

A.V.V.E. RADHA KRISHNA
Smt. S. SASIKALA, Advocates
Visakhapatnam, **Cell: 9866241669.**

IN THE HON'BLE COURT OF VII ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
I.A.895/2023 in O.S.393/2023

Between:
Sri P.S.S.P.H. Prasad (being rep. by GPA Holder Smt. K.R. Geetha Rani) ...Petitioner/Plaintiff
And:
Sri V. Raju lalnd & 2 others ...Respondents/Defendants

NOTICE

To,
3rd Respondent/3rd Defendant:
Datla Venkata Varaha Appala Narasimha Raju,
S/o. late J.J. Rama Chandra Raju, Hindu, aged 64 years, Raj Paradise Apartments, Flat No. B-4, Narasimha Nagar, New Raithu Bazar, Visakhapatnam-16.

Please take notice that the above named petitioner/plaintiff has filed the above I.A.895/2023 against you for grant ad-interim injunction order in favour of the petitioner and their men and agents for ever interfering with peaceful possession of and enjoyment of the petitioner over the petition schedule property in any manner. You are hereby order notice to you to appear in the above Court in person or through a pleader duly instructed, and the matter stands posted to **06-12-2024** at **10.30A.M.,** for your appearance, in default of your appearance on that day the petition will be heard and determined in your absence, exparte as per law.

A.V.V.E. RADHA KRISHNA
Smt. S. SASIKALA, Advocates
Visakhapatnam, **Cell: 9866241669.**

IN THE HONOURABLE COURT OF I ADDITIONAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM
I.A.No. 70/2024 in O.S.No.70/2016

Between:
Dasari Sanyasi Rao @ Thavudu and 3 Others . . . Petitioners/Plaintiffs
And:
Dasari Chinna(died) and 19 Others . . . Respondents/Defendants

NOTICE TO RESPONDENTS No.18 to 20/ PROPOSED DEFENDANTS No.18 to 20

To: 1. Dasari Kanna, W/o Late Thata Rao, Hindu aged 49 years, residing at D.No.24-82, Bottavanipalem, H/o Madhurawada, Visakhapatnam.
2. Dasari Revathi, D/o late Thata Rao, Hindu, aged 28 years, residing at D.No.24-82, Bottavanipalem, H/o Madhurawada, Visakhapatnam.
3. Dasari Rakesh, S/o Late Thata Rao, Hindu, aged 25 years, residing at D.No.24-82, Bottavanipalem, H/o Madhurawada, Visakhapatnam.

Please take notice that the petitioners/ plaintiffs filed the above petition under Order 22 Rule 4 of CPC read with Rule 28 of Civil Rules Practice praying the Honourable court to add the legal representatives of the deceased 3rd defendant i.e., 1) Dasari Kanna, W/o Late Thata Rao, 2) Dasari Revathi, D/o late Thata Rao, 3) Dasari Rakesh, S/o Late Thata Rao as defendants 18 to 20 in above I.A. No.70/ 2024 in OS 70/2016. The petition stands posted to 10-12-2024 for your appearance. Therefore, you are hereby called upon to appear before the Honourable court on **10-12-2024 at 10-30 A.M**. either in person or through a Pleader. In default of your appearance, the Honourable court will decide the matter exparte.

(BY ORDER OF THE HONOURABLE COURT)
Sri ENAMAREDDY GOVINDA REDDY
ADVOCATE, VISAKHAPATNAM
Cell : 9440123169

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి విజయగౌరి ప్రచారం

ప్రజాశక్తి -భీమునిపట్నం : పిడిఎఫ్ ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి కోరెడ్ల విజయగౌరి మంగళవారం భీమిలి డివిజన్ పరిధిలో ఉన్న పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఉపాధ్యాయులను కలిసి తొలి ప్రాధాన్యత ఓటు వేసి తనను గెలిపించాలని ఉపాధ్యాయులను కోరారు. భీమిలి, ఆనందపురం, పద్మనాభం, చినగదిలి మండలాల్లో ఆమె పర్యటన ఉత్సాహపూరితంగా సాగింది. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ఉపాధ్యాయులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ, 2025 మార్చిలో జరగనున్న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపించి శాసన మండలికి పంపించాలని విజ్ఞప్తి చేశారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టిఆర్ అంబేద్కర్ మాట్లాడుతూ, శాసన మండలి వేదికగా ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై గళం వినిపించేందుకు ఉద్యమ అభ్యర్థి విజయగౌరిని గెలిపించాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.పైడిరాజు, కార్యదర్శి ఉప్పాడ రాము, సిపిఎస్ విజయనగరం జిల్లా సబ్ కమిటీ కన్వీనర్ పి.రాంప్రసాద్, యుటిఎఫ్ భీమిలి, పద్మనాభం మండలాల అధ్యక్షులు అప్పల శ్రీను, కె.సన్యాసిరావు, కార్యవర్గ సభ్యులు రాంబాబు, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులనుద్దేశించి మాట్లాడుతున్న పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి విజయగౌరి

సిఐటియు కార్యకర్త రాజు మృతి

ప్రజాశక్తి -తగరపువలస : జివిఎంసి ఒకటో వార్డు పరిధి చిట్టివలస, సంతపేట బాకి వీధికి చెందిన సిఐటియు సీనియర్ కార్యకర్త బాకి రాజు మంగళవారం మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందారు. రాజు మృతి పట్ల సిఐటియు జోన్ కమిటీ నాయకులు ఆర్ఎస్ఎన్.మూర్తి, రవ్వ నరసింగరావు, ఎస్.అప్పలనాయుడు తదితరులు సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

గ్రావెల్ తవ్వకాలు జరుపుతున్న ప్రాంతం

అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు

ప్రజాశక్తి- ఆనందపురం : ఆనందపురం మండలం చందక పంచాయతీ జగన్నాధపురం గ్రామంలో సర్వేనెంబర్ 95లోని జగనన్న ఇళ్ల స్థలాలలో రాత్రివేళ క్రేన్ సహాయంతో అక్రమంగా గ్రావెల్ తవ్వుతూ లారీల్లో తరలిస్తున్నారు. రాత్రివేళ వాహనాలు విపరీతంగా తిరుగుతుండటంతో ఆ శబ్దాలకు గ్రామస్తులకు నిద్ర ఉండటంలేదు. అధికారులు స్పందించి గ్రావెల్ తవ్వకాలను నిలుపుదల చేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

12, 13 వార్డుల్లో ఎఎంహెచ్ఒ పర్యటన

ప్రజాశక్తి - ఆరిలోవ : జివిఎంసి 12, 13 వార్డుల్లో మంగళవారం జివిఎంసి ఎఎంహెచ్ఒ డాక్టర్ కె.కిషోర్ ఆకస్మికంగా పర్యటించారు. సిబ్బంది హాజరు, పనితీరు, క్లాప్ వెహికల్స్ ట్రిప్పుల వివరాలు, ప్రధాన కాలువల్లో పూడికలు తదితరాలను అడిగి తెలుసుకున్నారు. 12, 13 వార్డుల శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ సిబ్బందితో పాండురంగాపురం, దుర్గానగర్ ప్రాంతాల్లో పర్యటించి రహదారులను, ప్రధాన కాలువలను, వీధి కాలువలను పరిశీలించారు.

ఎక్కుజె ఎంసిఎ విద్యార్థికి గోల్డ్ మెడల్

ప్రజాశక్తి -ఆనందపురం : ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి మాస్టర్స్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (ఎంసిఏ)లో ఎక్కుజె కళాశాల విద్యార్థి గోల్డ్ మెడల్ సాధించారు. 2022 -24 బ్యాచ్‌కు చెందిన ఉంకలపల్లి కృపాకుమారి ఈ నెల 11వ తేదీన జాతీయ విద్యా దినోత్సవ వేడుకల సందర్భంగా ఎయు వీసీ ప్రొఫెసర్ శశిభూషణరావు సమక్షంలో ఫార్మసీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ గిరిజా శంకర్ ద్వారా మెరిట్ అవార్డును అందుకున్నారు. కృపాకుమారికి ఎక్కుజె కళాశాల ప్రెసిడెంట్ విఎ సిద్ధిఖీ, కరస్పాండెంట్ ఐహెచ్ ఫారూఖీ, డైరెక్టర్ డాక్టర్ పి.సుధారాణి, ఎంసిఎ విభాగాధిపతి డి.గంగాధర్, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

పశుగణన పక్కాగా చేయాలి

తాళ్లవలసలో పశుగణన అమలు తీరును పరిశీలిస్తున్న పశు సంవర్థక శాఖ డీడీ డాక్టర్ చంద్రశేఖర్

ప్రజాశక్తి -భీమునిపట్నం : ప్రస్తుతం జరుగుతున్న పశు గణనను పక్కాగా నిర్దేశిత గడువులోగా నిర్వహించాలని పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎం.చంద్రశేఖర్ సూచించారు. భీమిలి మండలంలోని పలు గ్రామాలను మంగళవారం ఆయన సందర్శించి పశు గణన అమలు తీరును పరిశీలించారు. జివిఎంసి 1 నుంచి 4 వార్డుల్లో, మండలంలోని తాళ్లవలస, మజ్జివలస, టి.నగరపాలెం, మూలకుద్దు గ్రామాల్లో ఆయన పర్యటించారు. ప్రతి ఇంటికీ వెళ్లి పశువుల వివరాలను సమగ్రంగా సేకరించాలని సిబ్బందికి సూచించారు. భవిష్యత్ ప్రణాళిక, విధాన రూపకల్పనకు కీలకమైన సమాచారాన్ని పశు గణన అందిస్తుందని చెప్పారు. జాతీయ స్థూల ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి దోహద పడుతుందన్నారు. అనంతరం మండల కేంద్రంలో ఉన్న భీమిలి డివిజన్ పశు వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో భీమిలి డివిజన్ సహాయ సంచాలకులు డాక్టర్ బి.వెంకటరమణ, తాళ్లవలస పశు వైద్యాధికారి డాక్టర్ ఎస్‌జి.ప్రశాంతి, సిబ్బంది పాల్గొన్నారు.

జీతాలు చెల్లించాలని కెజిహెచ్ సెక్యూరిటీ గార్డుల ధర్నా

ప్రజాశక్తి-సీతమ్మధార : మూడు నెలల జీతాలు చెల్లించాలని, ఇఎస్ఐ, పిఎఫ్ సక్రమంగా అమలు చేయాలని, ఉద్యోగులపై కాంట్రాక్టర్, అధికారుల వేధింపులు ఆపాలని, కనీస వేతనాలు అమలు చేయాలని కోరుతూ కెజిహెచ్ సెక్యూరిటీ గార్డులు మంగళవారం అక్కయ్యపాలెంలోని లేబర్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. అనంతరం జాయింట్ లేబర్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. దీనిపై జాయింట్ లేబర్ కమిషనర్ సానుకూలంగా స్పందించి, కాంట్రాక్టర్‌ను, అధికారులను త్వరలోనే పిలిపించి అందరి సమక్షంలో మీటింగ్ ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, ఎం.సుబ్బారావు, చంద్రమౌళి, చంద్రశేఖర్, సంతోష్, వై.రాజు పాల్గొన్నారు.

లేబర్ ఆఫీసు వద్ద ధర్నా చేస్తున్న కెజిహెచ్ సెక్యూరిటీ గార్డులు

గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి -భీమునిపట్నం : మండలంలోని పలు గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యాన మంగళవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని సింగనబంద, నారాయణరాజుపేట గ్రామాల్లో రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. వ్యవసాయ శాఖ జిల్లా అధికారి కె.అప్పలస్వామి మాట్లాడుతూ, రాగి కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ.4,290గా నిర్ణయించినట్లు తెలిపారు. చిరు ధాన్యాల సాగును పెంచాలని రైతులకు సూచించారు. త్వరలో రాగి పంటకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. వ్యవసాయ శాఖ అధికారి బి.శివ కోమలి మాట్లాడుతూ, రైతు సేవా కేంద్రాల్లో రాగి పంటలో విత్తన రకాలు వేగావతి, ఇంద్రావతి రైతులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది హరీష్, రమేష్ పాల్గొన్నారు.

14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి- ఆనందపురం : బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఈ నెల 14వ తేదీన ప్రారంభించనున్నట్లు లైబ్రేరియన్ బివిఎస్.అప్పారావు తెలిపారు. 14న జాతీయ పతకావిష్కరణ, 15వ తేదీన పుస్తకప్రదర్శన, హైస్కూల్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, 16న కవిసమ్మేళనం, హైస్కూల్ విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు, 17న గ్రంథాలయ రంగంలో విశిష్ట సేవలందించిన ప్రముఖులను స్మరించుకొనుట, 18న ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం, కథలు చెప్పడం, కథలు రాయడం, మ్యూజికల్ చైర్స్ పోటీలు, 19న భారతదేశంలో మహిళా ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా మహిళా దినోత్సవం, 20న ముగింపు సభ, మాస్ రీడింగ్, బహుమతి ప్రదానం ఉంటుందని వివరించారు.

పరిపాలనపై సర్పంచులు, ఎంపిటిసిలకు శిక్షణ

ప్రజాశక్తి -పద్మనాభం : పద్మనాభం మండల కాంప్లెక్స్‌లోని ఎంపిడిఒ కార్యాలయంలో మంగళవారం సర్పంచులకు, ఎంపిటిసి సభ్యులకు పరిపాలనపై శిక్షణా తరగతులు ఏర్పాటుచేశారు. శిక్షణా తరగతును ఎంపిపి రాంబాబు ప్రారంభించారు. శిక్షణలో తెలుసుకున్న అంశాలను పరిపాలనలో చూపించాలని సూచించారు.

నేరాలు ఘోరాలు

విద్యార్థి ఆత్మహత్య

ప్రజాశక్తి-గోపాలపట్నం : కడుపునొప్పిని భరించలేక విద్యార్థి ఆత్మహత్యచేసుకున్న సంఘటన గోపాలపట్నం పోలీసుస్టేషన్ పరిధి యల్లపువానిపాలెంలో చోటుచేసుకుంది. ఘటనకు సంబంధించి గోపాలపట్నం పోలీసుల కథనం ప్రకారం... యల్లపువానిపాలెంలో ఇల్లపు కుమారి, ఇద్దరు కుమారులతో కలిసి నివాసం ఉంటున్నారు. భర్త మరణించడంతో ఇల్లపు కుమారి ఎయిర్‌పోర్టులో కాంట్రాక్టు లేబర్‌గా పనిచేస్తూ ఇద్దరు పిల్లలను చదివిస్తున్నారు. పెద్దకుమారుడు ఇల్లపు నిఖిల్ స్థానిక పాఠశాలలో పదవతరగతి చదువుతున్నాడు. మంగళవారం కడుపు నొప్పి వస్తుందని స్కూల్‌కు వెళ్లనని తల్లికి నిఖిల్ చెప్పాడు. అనంతరం ఇల్లపు కుమారి పనికి వెళ్లిపోయింది. కడుపునొప్పిగా ఉందని, స్కూల్‌కు రాలేనని, అవకాశం ఉంటే మా ఇంటికి రండి అని స్నేహితులకు కూడా నిఖిల్ చెప్పాడు. నిఖిల్ తమ్ముడు కూడా అదే స్కూల్లో చదువుతున్నాడు. తమ్ముడు కూడా స్కూల్‌కు వెళ్లిపోయాడు. ఎవరు లేని సమయంలో నిఖిల్ ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మధ్యాహ్నం సమయంలో ఇంటికి వచ్చిన మిత్రులు తలుపు కొట్టినా తీయలేదు. బలవంతంగా తలుపుతోయగా నిఖిల్ ఆత్మహత్య చేసుకొని కనిపించాడు. విద్యార్థులు భయపడి స్థానికులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహాన్ని కెజిహెచ్‌కు తరలించారు. కుమారుని మృతితో తల్లి రోధిస్తోంది.

వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి -కరాస : ఎయిర్ పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధి న్యూ కరాసలో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఘటనకు సంబంధించి ఎయిర్‌పోర్టు పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం... మూనూరు రాజేష్ కుమార్ (35) భార్య మేరీ కుమారితో కలిసి న్యూ కరాసా సాయిబాబా వీధి గాంధీ బొమ్మ సమీపంలో అద్దె ఇంటిలో నివాసముంటున్నారు. రాజేష్‌కుమార్ నగరంలోని ఇండోర్ స్టేడియంలో బ్యాడ్మింటన్ కోచ్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. నాలుగు రోజుల క్రితం భార్యాభర్తల మధ్య గొడవలు రావడంతో భార్య పుట్టింటికి వెళ్లిపోయింది. అప్పటినుంచి కోచింగ్ ఇచ్చేందుకు స్టేడియానికి రాజేష్‌కుమార్ వెళ్లలేదు. రెండు రోజులుగా కోచ్ స్టేడియానికి రాకపోవడంతో విద్యార్థి మంగళవారం ఉదయం కోచ్ ఇంటికి వెళ్లి పిలిచాడు. కోచ్ పలకలేదు. తలుపులు తీసి ఉండడంతో లోపలకు వెళ్లి చూస్తే ఫ్యానుకు కోచ్ కనిపించాడు. ఆ విద్యార్థి వెంటనే విషయాన్ని తన తండ్రికి, పైన ఉన్న ఇంటి ఓనర్‌కు చెప్పాడు. ఇంటి ఓనర్ స్థానికుల సహాయంతో పోలీసులకు సమాచారం అందించారు. ఎయిర్‌పోర్టు పోలీస్ స్టేషన్ ఎస్ఐ రామకృష్ణ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. ఆత్మహత్యకు గల కారణాలపై కుటుంబ సభ్యులను ఆరాతీశారు. మృతునికి వివాహమై 13 ఏళ్లు అయినా పిల్లలు లేరు. కుటుంబ కలహాలా, లేక ఏ ఇతర కారణాల చేతనైనా ఆత్మహత్యకు పాల్పడ్డాడా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కెజిహెచ్‌కు తరలించారు. మృతుని తల్లి నూకాలమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిఐ చక్రధరరావు నేతృత్వంలో ఎస్ఐ రామకృష్ణ కేసు దర్యాప్తు చేపట్టారు.

30 కిలోల గంజాయి పట్టివేత

ఎంవిపి.కాలనీ : విశాఖపట్నం రైల్వే స్టేషన్ ఒకటో నెంబర్ ప్లాట్ ఫారం సమీపాన 30 కిలోల గంజాయిని ఆర్‌పిఎఫ్ ఇన్‌స్పెక్టర్ కె.రామకృష్ణ ఆధ్వర్యాన పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. ఒడిశా రాష్ట్రం గజపతి జిల్లాకు చెందిన రాజన్ పైక్, బీహార్ రాష్ట్రం ఈస్ట్ చంపారన్ జిల్లాకు చెందిన జావేద్ అన్సారి విశాఖపట్నం రైల్వే స్టేషన్ మీదుగా ముంబయికి ఈ గంజాయిని రవాణా చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితులను రిమాండ్‌కు పంపారు.

నా భూమి నాకు ఇప్పించరూ..

ప్రజాశక్తి- పద్మనాభం : మండలంలోని బాందేవపురం గ్రామంలో సర్వే నెంబరు 59/ 4,5లో 59 సెంట్లు భూమిని తాను కొనుగోలు చేశానని, ఈ భూమిని గ్రామస్తులు, నాయకులు గ్రామకంఠమని తహశీల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్నారని దండేటి అప్పన్న ఆవేదన వ్యక్తంచేశారు. ఈ మేరకు భూమికి సంబంధించిన డాక్యుమెంట్లతో తహశీల్దార్ ఆనందరావును కలిసి తన భూమిని తనకు అప్పగించాలని విజ్ఞప్తిచేశారు. 1962 బండి అప్పయ్య నుంచి దత్తి చిట్టయ్య ఈ భూమిని కొనుగోలు చేశారని, చిట్టయ్య కుమారుడు రాము నుంచి తాను కొనుగోలు చేశానని తహశీల్దార్‌కు ఇచ్చిన వినతిలో అప్పన్న పేర్కొన్నారు. దీనిపై తహశీల్దార్ స్పందిస్తూ భూమిని పరిశీలిస్తామని చెప్పారు.

దొడ్డిదారిన వేలానికి యత్నం!

ప్రజాశక్తి-పెందుర్తి : చినముషిడివాడ ఉడా లే-అవుట్‌లో సామాజిక అవసరాల నిమిత్తం ఉంచిన 1200 చదరపు గజాల స్థలానికి దొడ్డిదారిన ఆక్షన్‌కు అధికారులు యత్నిస్తున్నట్లు తెలుస్తోంది. న్యూస్ పేపర్లలో పబ్లిష్ చేయకుండా ఆక్షన్‌కు వెళ్లాల్సిన అవసరమేముందని పలువురు ప్రశ్నిస్తున్నారు. చినముషిడివాడ పంచాయతీగా ఉన్నప్పుడు 2005లో లే-అవుట్ వేశారు. రైల్ విహార్ కాలనీ పక్కన 40 అడుగుల రోడ్డుకు ఆనుకొని సుమారు 1200 చదరపు గజాలు స్థలాన్ని కమర్షియల్ కాంప్లెక్సు, బ్యాంక్, పోస్టాఫీస్, మార్కెట్ ఇతర సామాజిక అవసరాల నిమిత్తం కేటాయించారు. లే-అవుట్ ప్లాన్‌లో స్పష్టంగా ఉంది. కానీ ఇప్పుడు ఆ స్థలాన్ని వుడా ప్రయివేటు వ్యక్తులకు అమ్మడానికి ఆక్షన్‌లో పెట్టింది. ఆ స్థలం ప్రస్తుతం మార్కెట్ విలువ ప్రకారం రూ.6 కోట్లకు పైబడి ఉంటుంది. ఆక్షన్ వేయడానికి కొంతమంది నాయకులు నోఆబ్జెక్షన్ ఇచ్చినట్లు తెలుస్తోంది. కాలనీ వాసులను మోసం చేసి ప్రయివేట్ వ్యక్తులతో లాలూచీపడి అమ్మకానికి పెట్టడాన్ని స్థానికులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఆ స్థలంలో మార్కెట్ పెడతానని ప్రస్తుత కార్పొరేటర్ చాలాసార్లు హామీ ఇచ్చారు. కానీ ప్రస్తుత పరిస్థితులను చూస్తే కార్పొరేటర్ హామీలు ఉత్తుత్తివేనని అర్థమవుతుందని కాలనీ వాసులు అంటున్నారు. ఆ స్థలంలో వుడా కమర్షియల్ కాంప్లెక్స్, బ్యాంక్, పోస్టు ఆఫీస్ నిర్మించాలని కాలనీ వాసులు కోరుతున్నారు. అన్ని పత్రికల్లో పబ్లిష్ చేసి ఓపెన్ ఆక్షన్‌కు నోటిఫై చేస్తే రూ.10 కోట్ల పైబడి ఆదాయం ప్రభుత్వానికి లభిస్తుంది. కొత్త వుడా ఛైర్మన్ రాకముందే చక్కదిద్ది స్వాహా చేయడానికి ప్రయత్నిస్తున్నారని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

సమావేశంలో మాట్లాడుతున్న పెన్షనర్ల సంఘం నాయకులు

విద్రోహ దినాన్ని జయప్రదం చేయాలి

ప్రజాశక్తి -కరాస: ఇపిఎస్ పెన్షనర్లకు జరిగిన అన్యాయానికి నిరసనగా జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ఈ నెల 16వ తేదీన చేపట్టే విద్రోహ దినాన్ని జయప్రదం చేయాలని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సుధాకరరావు కోరారు. జివిఎంసి 52వ వార్డు పరిధి శాంతినగర్ హస్మీభవనంలో ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకరరావు మాట్లాడుతూ, ఇపిఎఫ్-95 పెన్షన్ ప్రారంభించిన తేదీ నవంబర్ 16న సంఘం ఏర్పడినప్పటి నుంచి విద్రోహ దినంగా పాటిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె.దీనబంధు, ఎస్‌కె.హుస్సేన్, వై.శ్రీనివాసమూర్తి, జింక్ భాస్కరరావు, జి.సూర్యచంద్రరావు, అరుణ్‌జి పాల్గొన్నారు.

కళింగ కార్పొరేషన్ డైరెక్టర్‌గా సనపల

ప్రజాశక్తి -మాధవధార : రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్‌గా సనపల వరప్రసాద్ నియమితులయ్యారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ అభివృద్ధికి కృషి చేశారు. 50వ వార్డు, మాధవధార అభివృద్ధికి విశేష కృషి చేశారు. నిరంతరం సేవా కార్యక్రమాలు చేస్తూ వస్తున్నారు. మురళీనగర్ వైశాఖి స్పోర్ట్స్ పార్క్ అధ్యక్షులుగా, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా, తెలుగుదేశం పార్టీ 50వ వార్డు అధ్యక్షులుగా, విశాఖ తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ఇన్‌ఛార్జిగా పనిచేశారు. రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించిన పార్టీ అధినాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వరప్రసాద్‌కు 50వ వార్డు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు.



టిడిపి సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి -తగరపువలస : జివిఎంసి ఒకటో వార్డు పరిధి సంతపేటలో మంగళవారం టిడిపి సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఒకటో వార్డు అధ్యక్షులు తమ్మిన సూరిబాబు, మాజీ కౌన్సిలర్లు కొప్పల రమేష్, చిలకా నరసింగరావు, పార్టీ నాయకులు కొప్పల కృష్ణ, డి.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం బెల్ట్ షాపులను నివారించాలి

ప్రజాపోరు ప్రచారంలో సిపిఎం నాయకులు

కె.కోటపాడులో మాట్లాడుతున్న గండి నాయనబాబు

క్రాంతినగర్‌లో మాట్లాడుతున్న జగ్గునాయుడు

ప్రజాశక్తి-యంత్రాంగం

అనకాపల్లి : అనకాపల్లి జిల్లాలో అక్రమంగా మద్యం బెల్ట్ షాపులను సిండికేట్లు నిర్వహిస్తున్నారని, వాటిని నివారించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం డిమాండ్ చేశారు. సిపిఎం ప్రజాపోరులో భాగంగా అనకాపల్లి పట్టణంలోని పూడిమడక రోడ్డు, రామాలయం వీధి, పెదరెల్లి వీధి, శారదా కాలనీలో సోమవారం ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేసి ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఇందులో పాల్గొన్న లోకనాథం మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వీధి వీధికి బ్రాందీ బెల్ట్ షాపులను ఇష్టానుసారంగా పెట్టి అక్రమంగా మద్యం అమ్మకాలు చేసి కోట్లాది రూపాయలను ప్రజల నుండి కొల్లగొడుతున్నారన్నారు. అయినా ఎక్సైజ్, పోలీసు శాఖల అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. దీని వల్ల పేదలు, కార్మికులు, వృత్తిదారులు, రైతులు, వ్యవసాయ కూలీలు మద్యానికి బానిసలై తమ రోజువారీ వేతనంలో అధిక మొత్తం ఖర్చు చేస్తున్నారని పేర్కొన్నారు. మరో వైపు మహిళలకు రక్షణ ఉండడం లేదని, మానభంగాలు, దొంగతనాలు, దోపిడీలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండలం కన్వీనర్ గంటా శ్రీరామ్, మండల కమిటీ సభ్యులు బొప్పే ఉమా మహేశ్వరరావు, కాళ్ళ తేలయ్య బాబు, జిల్లా కమిటీ సభ్యులు అల్లు రాజు, చలపతి, నూక అప్పారావు, ఎన్.అజయ్ తదితరులు పాల్గొన్నారు.

అచ్యుతాపురం : ప్రజా సమస్యలపై ప్రజా పోరు కార్యక్రమాన్ని అచ్యుతాపురంలో మంగళవారం సిపిఎం నాయకులు నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ ఆర్ రాము, నాయకులు అప్పారావు, నూక నాయుడు, రామకృష్ణ, సన్యాసిరావు పాల్గొన్నారు.

కె.కోటపాడు : ప్రజా సమస్యల పరిష్కారం కొరకు సిపిఎం ఆధ్వర్యంలో ఈ నెల 15న మండల కార్యాలయం వద్ద జరుగు ధర్నాలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా నాయకులు గండి నాయనబాబు కోరారు. మండలం కేంద్రంలో మంగళవారం ఆటో కార్మికులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ఎర్ర దేవుడు, వనము సూర్యనారాయణ పాల్గొన్నారు.

ఎంవిపి.కాలనీ : జివిఎంసి 18వ వార్డు అంజయ్యనగర్‌లో ఇంటింటి క్యాంపెయిన్ నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్‌కెఎస్‌వి.కుమార్ పాల్గొని మాట్లాడారు. ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. అధికారంలోకి వస్తే కరెంట్ ఛార్జీలు పెంచబోమన్న చంద్రబాబు ఎనిమిది వేల కోట్లు భారం వేయడం దారుణమన్నారు.

14న ధర్నాను జయప్రదం చేయాలి

ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 14న సీతమ్మధార తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు సిపిఎం మద్దిలపాలెం జోన్ కార్యదర్శి వి.కృష్ణారావు తెలిపారు. ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు.

మల్కాపురం : జివిఎంసి 62వ వార్డు పరిధి త్రినాధపురం, దుర్గానగర్ ఎస్ఆర్.కాలనీ, జివిఎంసి 63వ వార్డు పరిధి క్రాంతినగర్‌లో సిపిఎం నాయకులు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీచేశారు. చింతల్లోవ సచివాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం సచివాలయ అధికారులకు వినతి పత్రం అందించారు. క్రాంతినగర్‌లో జరిగిన పాదయాత్రలో సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ, తాము అధికారంలోకి వస్తే కరెంటు ఛార్జీలు పెంచబోమని చెప్పిన టిడిపి కూటమి ప్రభుత్వం ట్రూఅప్ ఇంధన సర్దుబాటు పేరుతో రూ.20వేల కోట్లు భారం ప్రజలపై వేయడం దుర్మార్గం అన్నారు. పెట్రోల్, డీజిల్, కరెంట్ ఛార్జీలు పెంచి ప్రజలపై భారాలు మోపడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మల్కాపురం జోన్ కార్యదర్శి పి.పైడిరాజు, నాయకులు కె.పెంటారావు, పి.రామారావు, కృష్ణ, కె.రమణ, సూరిబాబు, రాము, రాంబాబు, నరేష్, పి.సురేష్, గోపాల్, ప్రసాద్, నీలయ్య, అప్పలనర్సమ్మ, జయలక్ష్మి, కళావతి, దొడ్డమ్మ తదితర్లు పాల్గొన్నారు.

అంజయ్యనగర్‌లో మాట్లాడుతున్న ఆర్‌కెఎస్‌వి.కుమార్

అడవివరం : జివిఎంసి 98వ వార్డు పరిధి అడవివరం ఎస్‌సి కాలనీలోని సచివాలయాల వద్ద సిపిఎం గోపాలపట్నం జోన్ కమిటీ ఆధ్వర్యాన ధర్నా నిర్వహించారు. అధిక ధరలు తగ్గించాలని, విద్యుత్ ఛార్జీలు, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని, స్టీల్‌ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాలని నినదించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి.వెంకటరావు, ముద్దాడ వరప్రసాదరావు, సూర్యకాంతం, డి.వి.రమణ, ఆర్.శ్రీనివాసరావు, ఎం.రామునాయుడు, కె.అప్పారావు, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య సిబ్బందికి వస్త్రాలు

ప్రజాశక్తి -యంత్రాంగం

విజయవాడ ముంపు ప్రాంతాలలో 15 రోజులు పాటు సేవలందించిన జివిఎంసి పారిశుద్ధ్య కార్మికులకు పలుచోట్ల దుస్తులు పంపిణీచేశారు.

ములగాడ : 40వ వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు మంగళవారం నూతన వస్త్రాలు అందజేశారు. స్థానిక ఎకెసి కాలనీలో జరిగిన కార్యక్రమంలో నాగేశ్వరరావు మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యాన్ని ఫణంగా పెడుతున్నారని కొనియాడారు. వారి సేవలకు సత్కారంగా జివిఎంసి నిధులతో ఒక్కొక్కరికి రెండు జతల బట్టలను అందజేశామని తెలిపారు. అందులో భాగంగా తమ వార్డు నుంచి వెళ్లిన కార్మికులను సత్కరించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ రమేష్, సచివాలయ శానిటేషన్ సెక్రటరీ సత్తిబాబు, సూపర్‌వైజర్లు శ్రీను, కొండబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

గాజువాక : విజయవాడలో అలుపెరుగని సాహసం చేసిన పారిశుద్ధ్య కార్మికులను 65వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు అభినందించారు. కార్మికులకు ప్రభుత్వం తరపున ఇచ్చిన వస్త్రాలను వికాస్‌నగర్ సచివాలయాల ప్రాంగణంలో ఆయన అందజేశారు. ఈ సందర్భంగా నరసింహపాత్రుడు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సూచనతో ఇక్కడి నుంచి వెళ్లిన పారిశుద్ధ్య కార్మికులు వరద సమయంలో ఎంతగానో కష్టపడ్డారని వారి సేవలు వెలకట్టలేనివన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అరిలోవ : విజయవాడలో సేవలందించిన 13వ వార్డు పారిశుద్ధ్య కార్మికులకు వార్డు కార్యాలయంలో కార్పొరేటర్ కెల్లా సునీత, నాయకులు సత్యనారాయణ మంగళవారం దుస్తులను అందజేశారు. పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేమన్నారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎస్.రామారావు, సూపర్‌వైజర్లు బంగారు నాయుడు, మౌళి, సిబ్బంది పాల్గొన్నారు.

చైతన్య మహిళా కళాశాల విద్యార్థినులకు మెడల్స్

ప్రజాశక్తి -గాజువాక : గాజువాక చైతన్య మహిళా, పీజీ కళాశాలకు చెందిన పీజీ విద్యార్థినులు మౌలానా అబ్దుల్ ఆజాద్ అవార్డులను అందుకున్నారు. ఆంధ్ర యూనివర్సిటీ పరిధిలో అత్యధిక మార్కులకు సాధించిన ఈ కళాశాల విద్యార్థినులు బివై.రత్నం, పిఎస్.తనూజ, ఎస్‌వి.యామినికి సర్టిఫికెట్లతో పాటు మెడల్స్‌ని ఎయులో మంగళవారం జరిగిన కార్యక్రమంలో అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ విజయలక్ష్మి మాట్లాడుతూ, ఈ ఏడాది కెమిస్ట్రీ, గణితం, కంప్యూటర్ సైన్స్ విభాగాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చంద్రమహలక్ష్మి పాల్గొన్నారు.

బోరు బావి ప్రారంభం

ప్రజాశక్తి -గాజువాక : జివిఎంసి 72వ వార్డు పరిధి పాత కర్ణవానిపాలెం, శ్రీనగర్‌లో ఏర్పాటుచేసిన నూతన బోరు బావులను వార్డు కార్పొరేటర్ ఎజె.స్టాలిన్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టాలిన్ మాట్లాడుతూ, వార్డు పరిధిలో మౌలిక సౌకర్యాల కల్పనకు పెద్ద పీట వేస్తున్నామని చెప్పారు. ఇప్పటికే వార్డు పరిధిలో రోడ్లు, డ్రెయినేజీ పనులను పూర్తిచేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కరణంరెడ్డి నర్సింగరావు, జనసేన నాయకులు కరణం కనకారావు, సిరసపల్లి అప్పారావు, గొంతిన దేముడు, పెతకంశెట్టి జగన్ పాల్గొన్నారు.

మద్యం దుకాణాన్ని తరలించండి

ప్రజాశక్తి -మాధవధార : మాధవధార 48 ఎ బస్టాప్ వద్ద నూతనంగా ఏర్పాటుచేస్తున్న మద్యం దుకాణాన్ని తక్షణమే తరలించాలని మాధవధార గ్రామస్తులు డిమాండ్ చేశారు. బస్సులు నిలిపే స్థలం వల్ల అధిక సంఖ్యలో ప్రయాణికులు వస్తుంటారని, మందుబాబులు మద్యం తాగి మహిళలను, ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేసే అవకాశం ఉందని వారు తెలిపారు. మెయిన్ రోడ్డు కావడంతో విద్యార్థినులు, పాదచారులు, వాహనదారులకు ఆటంకం కలుగుతుందని పేర్కొన్నారు. తక్షణమే మద్యం దుకాణాన్ని తరలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సనపల వరప్రసాద్, పప్పల రామచంద్రరావు, కూన సత్యనారాయణ, సనపల శ్రావణ్ కుమార్, సనపల రమేష్ కుమార్ పాల్గొన్నారు.

జిల్లాలో ఉపాధి హామీ పనులు ప్రారంభించాలి

ప్రజాశక్తి-దేవరాపల్లి

జిల్లాలో ఉపాధి హామీ పనులు వెంటనే ప్రారంభించాలని, వలసలు నివారించాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి.వెంకన్న డిమాండ్ చేశారు. ఈ మేరకు సంఘం ఆధ్వర్యాన దేవరాపల్లిలో ఉపాధి హామీ కూలీలు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ జిల్లాలో కూలీలకు పనులు లేక వలసలు పోయే ప్రమాదం ఉందని, ఇప్పటికే అనేక గ్రామాలు ఖాళీ అయ్యాయని పేర్కొన్నారు. కూలీలను ఆదుకోవాల్సిన ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుందన్నారు. ప్రభుత్వ కూలీలకు ఇచ్చే రూ.300 ఏ మూలకు సరిపోదన్నారు. నిత్యావసర వస్తువులు ధరలు, విద్యుత్ చార్జీలు విపరీతంగా పెరిగాయని, అందుకు అనుగుణంగా ఉపాధి హామీ కూలీలకు రోజు కూలి రూ.600 చెల్లించాలని, ఏడాదికి 200 రోజులు పని కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ నిధులు కూలి నిమిత్తం ఇవ్వకుండా మెటీరియల్ ఛార్జీలు పెంచి కూలీల పొట్టగొడుతున్నారన్నారు. ప్రభుత్వం కూలీలకు ఇవ్వవలసిన అన్నిరకాల అలవెన్స్‌లు నిలిపి వేసిందని, బడ్జెట్లో నిధులు కోత విధించిందని తెలిపారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కూలీలు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న కూలీలు, వ్యకాస నేత వెంకన్న

పోలీసు స్టేషన్‌లో పరిశీలిస్తున్న ఎస్‌పి తుహిన్ సిన్హా

పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్‌పి

ప్రజాశక్తి-సబ్బవరం

వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సబ్బవరం పోలీస్ స్టేషన్‌ను మంగళవారం సందర్శించి తనిఖీ చేపట్టారు. పోలీసు సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులు పట్ల ముఖ్యంగా నిరుపేదలు, వృద్ధులు, మహిళలు సమస్యలు తెలుసుకుని పరిష్కార దిశగా సహకరించాలని కోరారు. గంజాయి అక్రమ రవాణా, నాటు సారా తయారీపై పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. పెండింగ్ కేసుల సీడీ ఫైల్స్‌ను పరిశీలించి, ఆయా కేసుల పురోగతిని తెలుసుకుని తగు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో పరవాడ డీఎస్పీ కెవి.సత్యనారాయణ, సబ్బవరం సిఐ పి.రమణ, ఎస్సైలు సింహాచలం, దివ్య, సిబ్బంది పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులపై అవగాహన

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి మండలం తగరంపూడి, వెంకుపాలెం గ్రామాలలో మంగళవారం మండల వ్యవసాయ అధికారి రంగాచారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వరి క్షేత్ర సందర్శన చేసి ప్రస్తుత పరిస్థితుల్లో వరిలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి రైతులతో కలిసి చర్చించారు. తరువాత గ్రామసభ నిర్వహించి రైతులకు ప్రస్తుత పంటలపై సూచనలు చేశారు. ఇందులో పాల్గొన్న సహాయ వ్యవసాయ సంచాలకులు సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పించి, వివిధ సేంద్రీయ ఉత్పత్తులు వివిధ పంటలలో ఏ విధంగా వినియోగించాలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తగరంపూడి సర్పంచ్ అప్పారావు, నాయకులు తాతారావు, గోవిందు, వ్యవసాయ సహాయకురాలు పుష్ప, జ్యోతి, మోహన్, ఏపీ సీఎం అఫ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

శిల్పి పరమేశ్వరరావుకు సత్కారం

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి ప్రాంతంలో ప్రముఖ దేవాలయంలో విగ్రహాలు తయారు చేయడంలో దిట్టగా ప్రముఖుల చేత ప్రశంసలు పొందిన రాష్ట్ర ప్రభుత్వ అవార్డు గ్రహీత, అనకాపల్లికి చెందిన ప్రముఖ శిల్పి విల్లూరి పరమేశ్వరరావును, ఏపీయూడబ్ల్యూజే యూనియన్ అనకాపల్లి అధ్యక్షులు మళ్ల భాస్కరరావును టిడిపి పట్టణ కార్యదర్శి డాక్టర్ నారాయణరావు ఆధ్వర్యంలో గౌరీ పరమేశ్వరి అమ్మవారి కార్తీకమాసం సందర్భంగా భరతనాట్యం ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అనంతరం జరిగిన సభలో ఈ సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి వ్యవస్థాపక అధ్యక్షులు కొణతాల కారుబాబు, కాండ్రేగుల వెంకట సత్యనారాయణ, కాండ్రేగుల దుర్గాప్రసాద్, దాడి ఈశ్వరరావు, సేవా సదన్ కార్యదర్శి కాండ్రేగుల తేజ, కోశాధికారి కొణతాల ఆదినాగేశ్వరరావు పాల్గొన్నారు.

మళ్ల సురేంద్రకు అభినందనలు

ప్రజాశక్తి-అనకాపల్లి : రాష్ట్ర గవర వెల్ఫేర్, డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమితులైన టిడిపి సీనియర్ నాయకులు మళ్ల సురేంద్రకు తన టెన్త్ క్లాస్ బ్యాచ్‌మెట్స్, బీసీ, గవర సంఘం నాయకులు మంగళవారం ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ప్రభుత్వ పరంగా రాష్ట్రస్థాయి పదవి రావడంతో అభిమానంతో వచ్చి సత్కరించారు. తనను రాజకీయంగా ప్రోత్సహిస్తున్న మిత్రులందరికీ సురేంద్ర కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడానికి సహకరించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడానికి గ్రామస్తులు సహకరించాలని జిల్లా పంచాయతీ అధికారి శిరీష రాణి కోరారు. అనకాపల్లి మండలం శంకరం చెత్త నుంచి సంపద కేంద్రాన్ని మంగళవారం ఆమె తనిఖీ చేశారు. గ్రామంలో ఎక్కడా అపారిశుధ్యం లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఈశ్వరరావు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

సంపద కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న డిపిఒ శిరీషారాణి

ఉచిత నేత్ర వైద్య శిబిరం

నేత్ర పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య నిపుణులు

ప్రజాశక్తి-అనకాపల్లి

తుమ్మపాల వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో విశాఖ శంకర్ ఫౌండేషన్ నేతృత్వంలో మంగళవారం తుమ్మపాల పోలమాంబ ఆలయం వద్ద ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో 190 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించగా 50 మందికి శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించి విశాఖ శంకర్ కంటి ఆసుపత్రికి తరలించారు. కార్యక్రమంలో తుమ్మపాల వాకర్స్ క్లబ్ అధ్యక్షులు ఎరుబండి సత్యానారాయణ(ఆర్టీసీ సత్యానారాయణ) శంకర్ ఫౌండేషన్ వైద్యులు నిఖిల్, దివ్య, ఝాన్సీ, క్యాంపు ఆర్గనైజర్ అశ్విని కుమార్, డాక్టర్ డిడి నాయుడు, దంతులూరి దిలీప్ కుమార్, సర్పంచ్ తట్ట పెంటయ్య నాయుడు, కర్రి బాబి, నడిపల్లి గణేష్, ఎంపీటీసీ పంచదార్ల కన్నారావు, బొడ్డపాటి రాజారావు, వాకర్స్ క్లబ్ కార్యదర్శి మహేష్, బాబురావు పాల్గొన్నారు.

వడ్డాది : బుచ్చయ్యపేట మండలం విజయరామరాజుపేటలో మంగళవారం విశాఖ ఎల్‌వి.ప్రసాద్ ఐ ఆసుపత్రి సహకారంతో స్థానిక వేగి మహాలక్ష్మి నాయుడు సారథ్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఆప్తాలమిస్టులు సాయి, గౌరీ, శరత్, లక్ష్మీ ప్రియ, స్వాతి 300 మంది రోగులకు కంటి తనిఖీ చేసి ఉచితంగా మందులు అందజేశారు. అవసరమైన వారిని గుర్తించి ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు విశాఖలో చేయించేందుకు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ యల్లపు విజయ్ కుమార్, క్యాంపు కోఆర్డినేటర్ స్వాములు. ఫీల్డ్ అసిస్టెంట్లు భూపతి సంతోషి పాల్గొన్నారు.

పలు జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

ఫిన్ స్విమ్మింగ్ పోటీలకు...

ప్రజాశక్తి- పరవాడ : జాతీయ స్థాయి ఫిన్ స్విమ్మింగ్ పోటీలకు మండలంలోని సంస్కృతి గ్లోబల్ స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. విశాఖలోని ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఈ నెల 3న ఏపీయూఎస్ఏ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో సంస్కృతి గ్లోబల్ స్కూల్ విద్యార్థులు వి.తేజేష్, వి.శ్యామ్ కుమార్, పి.తేజస్వరూప్, డి.నిఖిల్, ఆర్.సుప్రతీక్, ఎమ్.సంపత్ జె.జయదీప్, షాహిల్ గోవింద్, డి.హిమ ప్రభాస్, బి.లాస్య, కె.అతిక్ష నారాయణ, డి.బెర్నిక ప్రజ్ఞ, ఐ వైష్ణవి బంగారు, వెండి పతకాలు సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్. సీతాలక్ష్మి తెలిపారు. వీరు ఈ నెల 14 నుండి 17వ తేదీ వరకు ఢిల్లీలో జరుగు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల సీఈఓ కె.నిశాంత్ అభినందనలు తెలిపారు.

ఫుట్‌బాల్ పోటీలకు...

సబ్బవరం : మణిపూర్‌లో జరగబోయే జాతీయస్థాయి ఎస్‌జిఎఫ్ అండర్ -19 ఫుట్‌బాల్ పోటీలకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని సబ్బవరపు రేష్మ ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ పి.మురళీధరన్ తెలిపారు. ద్వితీయ ఇంటర్ ఎంపిసి చదువుతున్న రేష్మ ఈ నెల 8, 9, 10 తేదీల్లో గుంటూరు జిల్లా సత్తెనపల్లిలో జరిగిన అండర్ -19 ఫుట్ బాల్ ఆటల పోటీలలో పాల్గొని ప్రతిభ కనబర్చింది. ఈ మేరకు మంగళవారం కళాశాలలో ప్రిన్సిపాల్, ఆర్ఐఒ పి.మురళీధర్, ఇంచార్జి ప్రిన్సిపాల్ పివిఎన్.మూర్తి, ఫిజికల్ డైరెక్టర్ కె.రమణారావు, అధ్యాపకులు, విద్యార్థులు ఆమెకు అభినందనలు తెలిపారు.

సెపక్ తక్రా పోటీలకు ...

దేవరాపల్లి : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన టి.జస్వంత్ అనే విద్యార్థి జాతీయ స్థాయి సెపక్ తక్రా పోటీలకు ఎంపికయ్యాడు. ఈ నెల 9, 10 తేదీల్లో కర్నూల్‌లో జరిగిన అండర్ 17 సెపక్ తక్రా పోటీల్లో విశాఖపట్నం జట్టుకి 4వ స్థానం లభించింది. ఈ జట్టులో ప్రతిభ కనబరిచిన జస్వంత్ మణిపూర్లో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేశారని హెచ్‌ఎం పడాల్ దాసు, పిడి బాబురావు, కోచ్ విజయ్ కుమార్ తెలిపారు. జస్వంత్‌ను ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

సీనియర్ పాత్రికేయులు రాము మృతి

రాము (ఫైల్ ఫొటో)

ప్రజాశక్తి-వడ్డాది : బుచ్చయ్యపేట మండలం వడ్డాదికి చెందిన సీనియర్ పాత్రికేయులు శిరిగిరిశెట్టి రాము (58) కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం తెల్లవారుజామున వడ్డాదిలోని తమ స్వగృహంలో మృతి చెందారు. రాముకు భార్య, ఇద్దరు సంతానం ఉన్నారు. రాము గత 30 సంవత్సరాలుగా ఆంధ్రజ్యోతి దిన పత్రికలో బుచ్చయ్యపేట మండల విలేకరిగా పనిచేస్తున్నారు. ఎన్నో ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి చేశారు. ఏపియుడబ్ల్యూజే మాడుగుల ప్రెస్ క్లబ్ ఏర్పాటులో రాము కీలక పాత్ర పోషించారు. జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేశారు. ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ బత్తుల తాతయ్యబాబు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్‌బివిఎల్ స్వామి, జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి కె.చంద్రరావు, పలువురు ప్రజా ప్రతినిధులు, జర్నలిస్టు సంఘాల నాయకులు రాము మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

ఔటర్ రింగ్ రోడ్డుకు ప్రతిపాదనలు

ప్రజాశక్తి-అచ్యుతాపురం

అచ్యుతాపురం పట్టణంలో నుంచి భారీ వాహనాలు రాకపోకలు లేకుండా ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటుకు ప్రతిపాదనలు చేస్తున్నట్లు రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు చెప్పారు. అచ్యుతాపురం టిడిపి కార్యాలయంలో మంగళవారం రోడ్డు విస్తరణ బాధితులు ఆయన్ను కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూడిమడక రహదారి విస్తరణ వలన తమ గృహ సముదాయాలకు, వ్యాపార భవనాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని, తమకు న్యాయం చేయాలని కోరారు. దీనికి స్పందించిన నాగేశ్వరరావు మాట్లాడుతూ గతంలో ప్రతిపాదించిన ఫ్లై ఓవర్ బ్రిడ్జి, రహదారి విస్తరణ విరమించి ప్రత్యామ్నాయంగా ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదన చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సంఘం నాయకులు దేశంశెట్టి అప్పలనాయుడు, పల్లి శేషగిరిరావు, రెడ్డి వెంకటరావు, రెడ్డి సంధ్య, తిరగడం దేవి, వి.గుప్తా కుమార్, పి కొండబాబు, కే.వెంకునాయుడు, భవిరిశెట్టి అప్పారావు పాల్గొన్నారు.

మంచినీటి నాణ్యతా పరీక్షలు

ప్రజాశక్తి-యలమంచిలి

యలమంచిలి మున్సిపాలిటీ ద్వారా సరఫరా అవుతున్న మంచినీటి నాణ్యత పరీక్షలు ఆర్‌డబ్ల్యుఎస్ అధికార్లతో కలిసి నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ ఏఇ సుబ్బారావు మంగళవారం తెలిపారు. అన్ని వార్డుల్లోనూ సరఫరా అవుతున్న మంచినీటిని ఎక్కడికక్కడ పరీక్షించి తాగటానికి మంచిదా కాదా అని పరీక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. మురికి కాల్వల్లో కొన్నిచోట్ల డ్రింకింగ్ వాటర్ పైప్ లైన్లు ఉన్నాయని, అవి లీకైతే మంచినీరు కలుషితమై ప్రజలు ఇబ్బందులు పడిన సందర్భాలు అనేకం ఉన్నాయని తెలిపారు. అధికార్ల సూచన మేరకు అన్ని వార్డుల్లో మంచినీటి నాణ్యత పరీక్షిస్తున్నట్లు ఆయన చెప్పారు.

శానిటరీ సిబ్బందికి దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి-పరవాడ

వరదల సమయంలో అమరావతి. విజయవాడలో పారిశుధ్య పనులు నిర్వహించిన గ్రేటర్ విశాఖ 79వ వార్డు పరిధిలోని శానిటరీ సిబ్బందికి ఆ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ మంగళవారం దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేశపాత్రునిపాలెం గ్రామ పెద్దలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కోటేశ్వరరావు, కార్యదర్శులు కనకరాజు, గంగు నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

దుస్తులు అందిస్తున్న కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్

యాచకునికి దుప్పటి అందిస్తున్న దృశ్యం

యాచకులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-అనకాపల్లి : కార్తీక సోమవారం సందర్భంగా జెడి ఫౌండేషన్, శ్రీజానకిరామ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రోడ్డు పక్కన, ఫుట్ పాత్‌ల మీద ఇల్లులేని, కప్పుకోవడానికి బట్ట లేని వారిని గుర్తించి, వారికి దుప్పట్లను అందజేశారు. నుదురుపాటి తాతాజీ, వరలక్ష్మి, సంఘ సభ్యులు శారదా నది బ్రిడ్జి ఫుట్ పాత పైన పడుకున్న నిరుపేదలకు, రింగ్ రోడ్డు, నాలుగు రోడ్ల జంక్షన్ డివైడర్ల మీద పడుకున్న 20 మంది బీదవారికి 20 దుప్పట్లను అందజేశారు.

నూకాంబిక ఆలయ 25వ వార్షికోత్సవం

ప్రజాశక్తి-యలమంచిలి : మండలంలోని జంపపాలెంలో నూకాంబికా అమ్మవారి ఆలయ 25వ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. అమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. ఉదయం పూజలనంతరం మధ్యాహ్నం భక్తులకు భారీ అన్న సంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. సుమారు 1500 మంది భక్తులు పాల్గొన్నట్లు కమిటీ ప్రతినిధి పొలమరశెట్టి వెంకట్ తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు కర్రి అప్పన్న, పొలిమేర నాయుడు, శిలపరశెట్టి నాయుడు, పొలిమేర అప్పారావు, ఆడారి సత్యనారాయణ, శిలపరశెట్టి గణేశ్, పిల్లా వెంకట్ పాల్గొన్నారు.

14 నుండి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-సబ్బవరం : స్థానిక సబ్బవరం శాఖా గ్రంథాలయంలో ఈనెల 14 నుండి 20 తేదీ వరకు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు గ్రంథాలయ అధికారి వి.శిరీష తెలిపారు. మంగళవారం ఆమె స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ 14న వారోత్సవాలు ప్రారంభోత్సవం, 15న పుస్తక ప్రదర్శన, 16న చిత్రలేఖనం పోటీలు, 17న వ్యాసరచన పోటీలు, 18న పాటలు పోటీలు, 19న ముగ్గులు పోటీలు, 20న ముగింపు వేడుకలు, బహుమతుల ప్రదానం ఉంటుందని పేర్కొన్నారు. పాఠశాల విద్యార్థులు, పాఠకులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

చిత్తశుద్ధితో టిడిపి సభ్యత్వ నమోదు చేయాలి

యలమంచిలి : నియోజకవర్గంలో పార్టీ సభ్యత్వ నమోదును కార్యకర్తలంతా చిత్తశుద్ధితో చేయాలని టిడిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి ప్రగడ నాగేశ్వరరావు మంగళవారం పిలుపునిచ్చారు. నియోజక వర్గంలో వివిధ స్థాయిల్లో ఉన్న పార్టీ శ్రేణులకు టార్గెట్‌లు ఫిక్స్ చేయడం జరిగిందని చెప్పారు. నియోజకవర్గ ఇన్‌చార్జికి 10,000 సభ్యులు, రాష్ట్ర కార్యదర్శులకు 2,500, మండల పార్టీ అధ్యక్షులకు 2.500, అనుబంధ కమిటీ సభ్యులకు 1500, క్లస్టర్ ఇన్‌చార్జిలకు 1000, గ్రామశాఖ అధ్యక్షులు 300, బూత్ ఇన్‌చార్జిలు 200 సభ్యుల్ని చేర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

ఎస్‌సి వర్గీకరణ తీర్పును రద్దు చేయాలి

ప్రజాశక్తి-దేవరాపల్లి : ఎస్‌సి వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రద్దు చేయాలని మండల ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షులు కాటపల్లి అప్పారావు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కార్యకర్తల సమావేశానికి అధ్యక్షత వహించిన అప్పారావు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై కమిషన్ వేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు లేదన్నారు. వర్గీకరణ పేరుతో ఎస్సీ ఉమ్మడి ఉప కులాల మధ్య చిచ్చుపెట్టే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పని చేస్తున్నాయని దుయ్యబట్టారు. కార్యక్రమంలో మండల నాయకులు మచ్చ వీర్రాజు, సబ్బవరపు మాలిబాబు, మల్లేటి బుజ్జులు, కంచిమాల అప్పారావు, దువ్వాడ రమేష్, మచ్చ రామారావు, ఉల్లి శ్రీను, మల్లేటి అర్జున, ఉల్లి పరశురాం తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ ఆసుపత్రిలో సమస్యలపై వినతి

ప్రజాశక్తి-అనకాపల్లి : ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రి సమస్యలపై ప్రజాసంఘాల ఐక్యవేదిక ప్రతినిధులు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావుకు మంగళవారం వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు చిన్నియాదవ్, ఆళ్ల ప్రవీణ్ కుమార్, బండి అప్పారావు, బొబ్బిలి గోవిందరాజులు, సత్యారావు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రణాళికలపై శిక్షణ

ప్రజాశక్తి బుచ్చయ్యపేట

పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎంపీడీఓ విజయలక్ష్మి అన్నారు. గ్రామ పంచాయతీ సమగ్రాభివృద్ధి ప్రణాళికపై స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో రెండు రోజులు పాటు జరుగనున్న శిక్షణ తరగతులను మంగళవారం ఎంపిడిఒ ప్రారంభించారు. పంచాయతీ కార్యదర్శులు, వెలుగు వివోఎలు, టెక్నికల్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది హాజరైన ఈ శిక్షణ కార్యక్రమంలో గ్రామాల అభివృద్ధికి చేపట్టే కార్యక్రమాలపై ప్రణాళికలు ఎలా తయారు చేసుకోవాలో ఎంపిడిఒ, ఇఒపిఆర్‌డిలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి విజయలక్ష్మి, ఏపీఎమ్ రాజుబాబు, ఏపీఓ వరహాలబాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కె.కోటపాడు : ప్రభుత్వ సూచనలను అనుసరించి మండల, గ్రామ పంచాయతీల్లో నిధులు ఖర్చు చేయవలసి ఉంటుందని ఎంపీడీవో సాంబశివరావు అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లుకు మంగళవారం ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీల రాబడి ఖర్చు విషయంలో కార్యదర్శులు పారదర్శకంగా ఉండాలని ఆదేశించారు. కార్యక్రమంలో పరిపాలన అధికారి ఎస్.అప్పలరాజు మాట్లాడారు.

నేడు అభివృద్ధి ప్రణాళికలపై శిక్షణ

సబ్బవరం : గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలు 2025-2026పై ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం ఈ నెల 13న నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ పి.పద్మజ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలస్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వెలుగు సిబ్బంది దీనికి హాజరు కావాలని ఆమె కోరారు. 14న జడ్పీటీసీ, ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లకు శిక్షణా కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు.

పోషక లోపాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : వ్యవసాయంలో తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించడానికి పంటలకు వచ్చే చీడపీడలు, తెగుళ్లు, పోషకలోపాలను ముందుగా గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని విజయవాడ కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం సస్యరక్షణ అధికారి కె.వీరయ్య చౌదరి సూచించారు. జిల్లా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నేషనల్ పెస్ట్ సర్వెజిలెన్స్ సిస్టమ్ యాప్‌పై అనకాపల్లి, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు జిల్లాల వ్యవసాయ అధికారులు, రైతులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో నిర్వహించారు. ఇందులో వీరయ్య చౌదరి ఎన్‌పిఎస్ఎస్ యాప్ ప్రయోజనాలు, యాప్‌ని ఉపయోగించడంపై అవగాహన కల్పించారు. చీడపీడలు, తెగుళ్లను, పోషక లోపాలను పొలాల్లో రైతులు స్వయంగా ఎలా గుర్తించవచ్చునో తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా ఇంఛార్జి వ్యవసాయ అధికారి ఎమ్మెస్ వసంత్ కుమార్, ఆర్ఎఆర్ఎస్ అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ ముకుందరావు, జిల్లా వనరుల కేంద్రం, సహాయ వ్యవసాయ సంచాలకులు పి.శ్రీధర్, భూ సంరక్షణ సహాయ వ్యవసాయ సంచాలకులు కె.మురళి, ఏయస్ఆర్, విశాఖ జిల్లాల వ్యవసాయ అధికారులు ఏవో సూర్యప్రకాష్, సుబ్రహ్మణ్యం, విజయవాడ సహాయ కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు, కె.సురేష్, అధికారులు పాల్గొన్నారు.

గంజాయి కేసులో పదేళ్లు జైలు

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : గంజాయి అక్రమ రవాణా కేసులో ముద్దాయికి 10 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష, లక్ష రూపాయలు జరిమానా చోడవరం 9వ అడిషనల్ సెషన్స్ జడ్జికోర్టు న్యాయమూర్తి విధించినట్లు బుచ్చెయ్యపేట ఎస్ఐ ఎ.శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు ప్రకారం... 2014 డిసెంబర్ 2న నాటి బుచ్చయ్యపేట కె.లక్ష్మణరావుకు వచ్చిన సమాచారం మేరకు ఆయన తన సిబ్బందితో ఆ రోజు ఉదయం 8 గంటలకు మండలంలోని రాజాం జంక్షన్ దగ్గరలో చెరుకు కాటా వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. అటుగా వస్తున్న ఎపి31 టిడబ్ల్యు 1494 నెంబర్ గల ఆటోను తనిఖీ చేయగా అందులో 36 కేజీల గంజాయి పట్టుబడింది. దీంతో గంజాయి తరలిస్తున్న పడాల నాగేశ్వరరావు, గుర్రం నగేష్‌లను పోలీసులు అరెస్టు చేసి కేసు నమోదు చేశారు. ఎస్సై కె.లక్ష్మణరావు దర్యాప్తు చేపట్టి న్యాయస్థానంలో అభియోగపత్రం దాఖలు చేశారు. ఈ కేసులో నేరం రుజువు కావడంతో చోడవరం 9వ అడిషనల్ సెషన్స్ జడ్జికోర్టు న్యాయమూర్తి కె.రత్న కుమార్ ముద్దాయిల పడాల నాగేశ్వరరావు, గురం నాగేస్‌కు 10 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష, లక్ష రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు. జరిమానా లక్ష రూపాయలు కట్టని ఎడల మరో రెండున్నరేళ్లు జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుంది. ఈ కేసులో పిపి ఉగ్గిన వెంకట్రావు వాదనలు సమర్థిస్తూ కోర్టు ఈ తీర్పును వెల్లడించినట్లు ఎస్ఐ శ్రీనివాసరావు తెలిపారు.

జర్మనీలో ఉద్యోగ అవకాశాలు

ప్రజాశక్తి-అనకాపల్లి

ఎపి రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపిఎస్ఎస్‌డిసి), ఒంకాప్ ద్వారా బీఎస్సీ, జిఎన్ఎం చదువుతున్న విద్యార్థులకు జర్మనీ భాష నేర్పించి జర్మనీ దేశంలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ఎన్.గోవిందరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ పొందే అభ్యర్థులు జర్మనీ దేశంలో పనిచేయడానికి సిద్ధంగా ఉండాలని, 35 ఏళ్ల వయస్సు ఉండి, బీఎస్సీ నర్సింగ్ చేసిన వారికి రెండేళ్ళ, జిఎన్ఎం నర్సింగ్ చేసిన వారికి మూడేళ్ల అనుభవం ఉండాలని కోరారు. ఆరు నెలల పాటు గుంటూరులో రెసిడెన్స్ స్కాలర్ విధానంలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, శిక్షణ సమయంలో జర్మనీ భాషలో ఏ1, ఏ2, బి1, బి2 స్థాయికి శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు. రూ.75 వేలు కాష్ డిపాజిట్ చేయాలని, అభ్యర్థులు వారి ఒరిజినల్ సర్టిఫికెట్లను సబ్మిట్ చెయ్యాలని కోరారు. శిక్షణ విజయవంతంగా ముగించుకున్న అభ్యర్థులకు జర్మనీ వీసా పొందిన తర్వాత ఆ డిపాజిట్ తిరిగి చెల్లించడం జరుగుతుందన్నారు. ఈ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు సుమారు యూరో 2400 నుండి 3500 వరకు (భారత కరెన్సీలో సుమారు రూ.2,33,000 నుండి రూ. 3,26,000 వరకు) లభించే అవకాశం ఉందన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ఈ నెల 24వ తేదీ వరకు గడువు ఉందని, డిసెంబర్ 1వ తేదీ నుంచి శిక్షణ తరగతులు ప్రారంభించడం జరుగుతుందని పేర్కొన్నారు. అదనపు సమాచారం గురించి 9988853335 నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

ఘనంగా శూలాల మహోత్సవం

ప్రజాశక్తి-కశింకోట : కశింకోట మండలం బంగారయ్యపేట గ్రామంలో రెండో కార్తీక సోమవారం సందర్భంగా శ్రీచౌడేశ్వరి సాంబమూర్తి శూలాలు మహోత్సవం ఘనంగా జరిగింది. భక్తులు వంటిపై శూలాలు ధరించి గ్రామ పుర వీధుల్లో తిరిగారు. పలు గ్రామాల భక్తులు వీటిని తిలకించారు.

వేణుగోపాలస్వామి ఆలయంలో సామూహిక వ్రతాలు నిర్వహిస్తున్న దృశ్యం

ఆలయాలకు పోటెత్తిన భక్తులు

ప్రజాశక్తి-అనకాపల్లి : కార్తీక మాసం ఏకాదశి సందర్భంగా అనకాపల్లి మండలం, పట్టణంలోని పలు దేవాలయాల్లో పూజలు నిర్వహించేందుకు భక్తులు పోటెత్తారు. తుమ్మపాల శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు భాస్కర్, పవన్ భక్తుల పేరిట అర్చనలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నడిపల్లి గణేశ్వరరావు, కర్రి బాబి, మార్టూరు అజయ్, బుదిరెడ్డి నరసింగరావు, నడిపల్లి బోసు బాబు, గొంతిన శ్రీనివాసరావు, బుదిరెడ్డి సూరిబాబు, పల్లేల గణేష్, పస్నీరు చంటి, సిరిసాల నాగు, వియ్యపు చంటి, వెంకటపతి రాజు, ఆర్టీసీ సత్యనారాయణ, గొంతిన వెంకటరావు తదితరులు పాల్గొన్నారు

16న మహా ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : రాష్ట్రవ్యాప్తంగా ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 16న విజయవాడలో జరిగే మహా ధర్నా కార్యక్రమానికి హాజరై జయప్రదం చేయాలని ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కోన లక్ష్మణ ఆటో డ్రైవర్లకు పిలుపునిచ్చారు. మండలంలోని సీతయ్య పేట శ్రీ దుర్గాంబ వాణి ఆటో స్టాండ్స్ వద్ద డ్రైవర్స్ మంగళవారం జరిగిన సమావేశంలో లక్ష్మణ మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పిల్ల రాజు, ఇందుల రాంబాబు, కరగని రాజబాబు, కె.రవి, వి.బంగారు రాజు, ఎమ్.సురేష్ పాల్గొన్నారు.

అనకాపల్లి : ఈ నెల 16న విజయవాడలో జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కోన లక్ష్మణ అనకాపల్లి పట్టణంలో మంగళవారం పలు ఆటో స్టాండ్స్ వద్ద సమావేశాల్లో ఆటో డ్రైవర్లకు పిలుపునిచ్చారు.

గోవాడ సుగర్ ఫ్యాక్టరీని ఆదుకోవాలి

ప్రజాశక్తి-వడ్డాది : గోవాడ సుగర్ ఫ్యాక్టరీని ప్రభుత్వం ఆదుకోవాలని గోవాడ సుగర్స్ రైతుల పరిరక్షణ సమితి అధ్యక్షులు అడపా నరసింహమూర్తి డిమాండ్ చేశారు. వడ్డాదిలో మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో సహకార రంగంలో కొనసాగుతున్న ఏకైక ఫ్యాక్టరీ గోవాడ ఫ్యాక్టరీ మాత్రమేనని, దీనికి పూర్వ వైభవం తీసుకురావాల్సిన బాధ్యత ప్రభుత్వ పెద్దలపై ఉందని స్పష్టం చేశారు. అనకాపల్లి ఎంపీ సీఎం.రమేష్, అనకాపల్లి, చోడవరం, మాడుగుల ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ, కెఎస్ఎన్ఎస్ రాజు, బండారు సత్యనారాయణమూర్తి చొరవ తీసుకొని, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి ఫ్యాక్టరీని పరిరక్షించాలని కోరారు. ఫ్యాక్టరీలో నిల్వ ఉన్న మొలాసిస్, పంచదార అమ్ముకాలు చేపట్టి రైతుల బకాయిలు తక్షణమే చెల్లించాలని కోరారు.

టిడిపి సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండల కేంద్రం దేవరాపల్లిలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, క్లస్టర్ ఇంచార్జ్ గుల్లిపల్లి అర్జున ఆధ్వర్యంలో ఎరుకల కాలనీలో చేపట్టిన ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మొల్లి కృష్ణమూర్తి, సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, వార్డు మెంబర్లు దివి శంకర్రావు, కొల్లి ఈశ్వరరావు, సిమ్మ అప్పన్న, బండారు అప్పలనాయుడు, గవిరెడ్డి సింహ, అల్లు అబద్ధం మాలిబాబు, శంకర్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తలకు శిక్షణ

ప్రజాశక్తి-కశింకోట : మండలంలోని తాళ్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలకు శిక్షణ తరగతులు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఆయుష్ మిషన్ అధికారి డాక్టర్ కుసుమకుమారి మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు సాధారణ వ్యాధులతో పాటు మధుమేహం వ్యాధికి అందించాల్సిన వైద్య సేవలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి యు.రమేష్, ఎంపీహెచ్ఇఒ సుబ్బారావు, ప్రసాద్, నరసింగరావు, శివ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

'ఉల్లాస్' వాలంటీర్లకు శిక్షణ

ప్రజాశక్తి - రావికమతం : స్వయంశక్తి గ్రూపుల్లోని వయోజకులైన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఉల్లాస్ పథక లక్ష్యమని వెలుగు ఎపిఎం ఈశ్వరరావు అన్నారు. మంగళవారం మండల పరిషత్తు కార్యాలయంలోఉల్లాస్ పథకం ద్వారా గ్రామాలలో ఎంపిక చేసిన వాలంటీర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు..మండలంలో 1893 స్వయం సహాయక సంఘాలు ఉండగా, అందులో 57 గ్రామ సంఘాలు, 20వేల మంది స్వయం సహాయక సభ్యులు ఉన్నాయన్నారు.వీరిలో నాలుగు వేలమంది వరకు నిరక్షరాస్యులు ఉన్నట్లు గుర్తించామన్నారు మొదటి విడతలో 560 మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు 10 మందికో ఒకరు చొప్పున 56 మంది వాలంటీర్లను నియమించి వారికి శిక్షణనిస్తున్నట్లు తెలిపారు. వీరికి రోజూ రాత్రిపూట రెండుగంటలపాటు అక్షరాలు నేర్పిస్తారన్నారు. వాలంటీర్లంతా స్వచ్ఛందంగా పనిచేస్తారని, వారికి ప్రభుత్వం నుంచి ఎటువంటి పారితోషికం ఇవ్వడం లేదన్నారు. ఆయా కేంద్రాలను ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు ,వెల్ఫేర్ అసిస్టెంట్లు పర్యవేక్షణ చేస్తారన్నారు. ఎంపిడిఒ భానోజీ రావు, సిడిపిఒ ఉషారాణి, ఉపాధిహామీ ఏపిఒ కాశి, ఆర్డబ్ల్యూఎస్ ఎఇ వసంతరావు పాల్గొన్నారు.

అగ్నాస్త్రం తయారీపై అవగాహన

ప్రజాశక్తి-గొలుగొండ : మండలంలోని కొత్తఎల్లవరం గ్రామంలో మంగళవారం రైతులకు, మహిళలకు అగ్నస్త్రం కషాయం తయారీపై అవగాహన కల్పించారు. మాస్టర్ ట్రైనర్ కె.వరలక్ష్మీ మాట్లాడుతూ వేపాకులు, వెల్లుల్లి, పచ్చిమిర్చి, జిల్లేడు ఆకులు, నాటు ఆవు మూత్రంతో దీని తయారీపై అవగాహన కల్పించారు. ఇది అన్ని రకాల పంటలలో వచ్చే కాయ తొలుచు, కాండం తొలుచు పురుగుల నివారణకు ఉపయోగపడు తుందన్నారు. కార్యక్రమంలో ఐసిఆర్‌పిఎస్ పార్వతి, ఎర్రయ్యమ్మ, గంగ, సత్యవేణి, శాంతికుమారి, రైతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పశు వైద్య శిబిరానికి స్పందన

ప్రజాశక్తి- నర్సీపట్నం టౌన్ : మండలంలో నీలంపేట గ్రామంలో చెట్టుపల్లి పశువైద్య శాల అధ్వర్యంలో మంగళవారంఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు.విశాఖపట్నం డిఎల్‌డిఎ ఆధ్వర్యంలో పశు గర్భకోశ వ్యాధుల నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. సర్పంచ్ అప్పలనాయుడు, గ్రామ పెద్దలు వెంకునాయుడు శిబిరాన్ని ప్రారంభించారు. నర్సీపట్నం వెటర్నరీ ఎడి డాక్టర్ డబ్ల్యు.రాంబాబు ఆధ్వర్యంలో ఎదకు రాని 54 పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు అందించామని డాక్టర్ పుష్ప తెలిపారు. గొంతు వాపు వ్యాధి నివారణ టీకాలు వేశారు. 17 లేగ దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీచేశామని అన్నారు. 46 మేకలకు, 62 కోళ్లకు వివిధ వ్యాధులకు చికిత్సలు అందించామన్నారు. పాడి పశువులకు ఖనిజలవణ మిశ్రమ ప్యాకెట్లు అందించామన్నారు. కార్యక్రమం లో పశు వైద్యులు డాక్టర్ పి నరేష్, రమేష్, హరి ప్రియ, శిరీష, సురేష్, వెటర్నరీ అసిస్టెంట్లు కన్న బాబు, రవి చంద్ర, కృష్ణ, గోపాల మిత్ర గంగరాజు, రాముపాల్గొన్నారు.

పలుగ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి - చీడికాడ : రైతులందరూ ఎన్‌పిసిఐ అకౌంట్ లింక్ చేయించుకోవాలని, లేకుంటే ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందలేరని వ్యవసాయ అధికారిని ఎ.కృష్ణవేణి తెలిపారు. మంగళవారం మండలంలోని చుక్కపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రస్తుతం పలుచోట్ల వరి పంట మానిపండు తెగులు సోకిందని, రైతులు తగు సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. జీడి,మామిడి తోటల రైతులందరూ రూ.1540ప్రీమియంతో బీమా చేయించుకుంటే, ప్రకృతి వైపరీత్యాలతో పంటనష్టాలకు పరిహారం పొందవచ్చని సూచించారు. ఎంపిఇఒ రంగనాథ్, గ్రామ వ్యవసాయాధికారి కె.దేవితల్లి పాల్గొన్నారు.

గొలుగొండ : మండలంలోని కసిమి పంచాయతీ జమ్మవరం గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి సుధారాణి వరిపై వచ్చే తెగుళ్లపై పలు సూచనలు, సలహాలు అందించారు. అనంతరం కంకి తెగులు, రెమ్మ తెగులు నివారణకు సస్యరక్షణ చర్యలను వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జియో ట్యాగింగ్‌కు ఇంటింటా సర్వే

ప్రజాశక్తి -కోటవురట్ల : మండల వ్యాప్తంగా అన్ని ఇళ్లను సచివాలయ అధికారులు జిపిఎస్ ద్వారా(మ్యాపింగ్) అనుసంధానం చేస్తున్నారు, గత వైసిపి ప్రభుత్వంలో వాలంటీర్లు 50 ఇళ్లు చొప్పున కేటాయించి తదనుగుణంగా పూర్తి చేశారు, ప్రస్తుతం వాలంటీర్ల వ్యవస్థ మునుగడలో లేకపోవడం తో ప్రభుత్వ కార్యక్రమాలు సంక్షేమ పథకాలు, మరింత చేరువచేసే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది, దీనిలో భాగంగానే జియో ట్యాగింగ్ ప్రక్రియ కొనసాగుతోంది.

సోమవారం మండల ప్రత్యేక అధికారిణి, డిఎల్‌డిఒ ఉదయశ్రీ తంగేడు గ్రామంలో జరుగుతున్న తీరును పరిశీలించారు, ప్రతి ఇంటికి ఫోటో తీసి యాప్‌లో నిక్షిప్తం చేస్తున్నారు, ఇంటి ఫోటోతో పాటు కుటుంబ యజమాని లేదా కుటుంబ సభ్యుల్లో ఒకరినుండి ధ్రువీకరణ నిమిత్తం వేలిముద్ర లేదా ఐరిష్ ద్వారా అనుసంధానం చేయాలని సూచించారు, జియో ట్యాగింగ్ విషయంలో సాంకేతిక సమస్య తలెత్తుతుంది, ఆధారాలు తీసుకుంటున్న సమయంలో డివైజర్లు సక్రమంగా పనిచేయక సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు, పలు ప్రాంతాల్లో నెట్వర్క్ సమస్య కూడా తలెత్తుతోందని వాపోతున్నారు.

సర్వే తీరును పరిశీలిస్తున్న స్పెషలాఫీసర్ ఉదయశ్రీ

గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ

ప్రజాశక్తి -నక్కపల్లి : మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం ఎంపిడిఒ డి సీతారామరాజు ఆధ్వర్యంలో అధికారులకు గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక పై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ సీతారామరాజు మాట్లాడుతూ పంచాయతీల్లో అందుబాటులో ఉన్న వనరులు, ప్రభుత్వ నిధులతో గ్రామాల్లో అత్యంత ప్రాధాన్యత కలిగిన పనులను పూర్తి చేయాలన్నారు. అన్ని పంచాయతీ గ్రామాల్లోనూ ప్రజల అవసరాలు గుర్తించి, అవి చేయడానికి ప్రణాళిక రూపొందించాలన్నారు.

అన్ని పంచాయతీ గ్రామాల్లోని ప్రజలకు కనీస అవసరాలైన తాగునీరు, పారిశుధ్యం,వీధి దీపాలు, రోడ్లు, మురుగునీటి కాలువల నిర్వహణ వంటి సౌకర్యాలు కల్పనపై ప్రధానంగా దృష్టిసారించాలన్నారు. ఇఒపిఆర్‌డి ఎం.శ్రీను, మండలస్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

రోలుగుంట : రోలుగుంట మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళిక కొరకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్షణలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వివోఏ సభ్యులు హాజరయ్యారు. ఎంపిడిఒ నాగేశ్వరరావు పంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై వివరించారు. కార్యక్రమంలో ఎంపిపి యర్రంశెట్టి శ్రీనివాసరావు, ఇన్‌చార్జ్ ఇఒపిఆర్‌డి చిరంజీవి పాల్గొన్నారు.

చెరుకు పైర్లను క్షేత్రస్థాయిలో పరిశీలన

ప్రజాశక్తి - రావికమతం: రావికమతం, గర్నికం గ్రామాల్లో మంగళవారం గోవాడ సుగర్ ఫ్యాక్టరీ ఎఒ తమరాన కొండబాబు ఆధ్వర్యంలో ఫీల్డ్ సిబ్బంది రైతులు సాగు చేస్తున్న చెరుకు పంటను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎఒ కొండబాబు మాట్లాడుతూ ఈ ఏడాది రైతులు పండించిన చెరుకును సుగర్ ఫ్యాక్టరీకే వేయాలని, గతంలోలా కాకుండా ఈ ఏడాది ఫ్యాక్టరీ కి చెరుకు సరఫరా చేసిన రైతులకు సకాలంలో పేమెంట్లు అందజేస్తామన్నారు.

దీంతో రైతులు వ్యాపాడ అప్పారావు, పోతల తాత బాబు తదితరులు గత ఏడాది తోలిన చెరుకకే ఇప్పటికీ పూర్తిస్థాయిలో పేమెంట్లు ఇవ్వలేదని, దీనికి తోడు ఫ్యాక్టరీ రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం 3500 మద్దతు ధర ప్రకటించి, చెరకు తోలిన రైతులకు 15 రోజులకు ఒక పర్యాయం పేమెంట్ ఇవ్వాలని కోరారు. అదేవిధంగా వచ్చే ఏడాదికి చెరకు సాగు చేసే ప్రతి రైతుకు ఉచితంగా విత్తనపు దవ్వ, రాయితీపై ఎరువులు ,క్రిమిసంహారక మందులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఫీల్డ్ స్టాఫ్ పులగాయల సత్యనారాయణ, చిన్ని హరిహరరావు, సానుబిల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

సామూహిక సత్యనారాయణ వ్రతాలు

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ : కార్తీక శుద్ధ ఏకాదశి సందర్భంగా స్థానిక ఉత్తరవాహిని తీరంలోని రమా సమేత వీరవెంకట సత్యనారాయణ స్వామి దేవాలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు మంగళవారం నిర్వహించారు భక్తులు స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్తీకపౌర్ణమి, బహుళ ఏకాదశి రోజున సత్యనారాయణ వ్రతాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.

ఆలయాల అభివృద్ధికి పూర్తి సహకారం

మాట్లాడుతున్న అప్పారావు

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ : మున్సిపాలిటీలో ఆలయాల అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా తమవంతు పూర్తి సహకారం అందిస్తామనిమాజీ ఎంపిటిసి మాకిరెడ్డి అప్పారావు తెలిపారు. మంగళవారం విలేకర్లతో మాట్లాడుతూ, ఒకటో వార్డు రామాలయం వద్ద కళ్యాణ మండపం నిర్మిస్తానని, స్పీకర్ సతీమణి చింతకాయల పద్మావతి అనుమతిస్తే, వాళ్ళ పెద్ద కుమారుడు చింతకాయల విజయ్ తో శంకుస్థాపన చేయిస్తానని అప్పారావు ప్రకటించారు. శివాలయానికి ప్రభుత్వ నిధులు మంజూరయ్యాయని తెలుగుదేశం పార్టీ నాయకులు చేసిన ప్రకటనలపై హర్షం వ్యక్తం చేశారు రెతాను అయ్యన్న సోదరుల ఆధ్వర్యంలోనే రాజకీయ ప్రవేశం చేశానని వారి సహకారంతోనే రెండో వార్డులో శివాలయాన్ని, ఒకటో వార్డులో రామాలయాన్ని అభివృద్ధి చేశానన్నారు. సన్యాసిపాత్రుడు ప్రోద్భలంతో నిరుపయోగంగా ఉన్న శివాలయం ప్రాంతాన్ని అభివృద్ధి చేశానన్నారు. లయన్స్ క్లబ్ సహకారంతో శివాలయానికి ప్రహరీ నిర్మించామన్నారు. ఆలయ ప్రాంగణంలో తన సొంత నిధులతో మండపం నిర్మించి అయ్యన్నపాత్రుడు తండ్రి వరహాలు దొర పేరు పెట్టానని గుర్తు చేశారు. ఒకటో వార్డు రామాలయం ఎప్పటి నుండో ఆదరణ లేక వెలవెలబోతుందని, ఆలయాన్ని అభివృద్ధి చేసి ఆ ప్రక్కనే ఉన్న యాగశాల ప్రదేశంలో కళ్యాణ మండపం నిర్మిస్తానని ప్రకటించారు. దానికి ప్రభుత్వం నుంచి నిధులు ఇప్పిస్తే సంతోషమన్నారు

పలుచోట్ల రెవెన్యూ గ్రామసభలు

ప్రజాశక్తి-గొలుగొండ : మండలంలోని పప్పుశెట్టిపాలెం గ్రామంలో మండల రెవెన్యూ సర్వేయర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం రీ సర్వే గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా 48 మంది రైతులు వివిధ సమస్యలపై దరఖాస్తులు అందజేశారు. ఆయాసమస్యలను త్వరలో పరిష్కారం చూపుతామని అధికారులు వెల్లడించారు.కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు బెల్లపు కొండలరావు పాల్గొన్నారు.

రోలుగుంట : సమగ్ర భూ రీ సర్వేలో సమస్యలుంటే తమ దృష్టికి తేవాలని దృష్టికి మండల తహశీల్దార్ సిహెచ్.నాగమ్మ అన్నారు. మంగళవారం మండలంలోని కొవ్వూరు గ్రామంలో రీ సర్వే గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ .నాగమ్మ మాట్లాడుతూ రీ సర్వే సమస్యలే కాకుండా ఇతర భూసమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. అనంతరం నీటి సంఘం ఎన్నికలు నిర్వహణకు పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు.

కొవ్వూరు రెవెన్యూ పరిధిలో ఉన్న పోతలవానిచెరువు, కసుమల చెరువు నీటిసంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. ఈ మేరకు జిల్లా పరిషత్ హైస్కూల్, మండల ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. రెండు సంఘాలకు కలిసి 12 మంది డైరెక్టర్ల ఎంపిక జరగనుందని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శంకర్, స్థానిక సర్పంచ్ యర్రంశెట్టి కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

దీర్ఘకాలిక వ్యాధులపై అవగాహన

ప్రజాశక్తి - రావికమతం: దీర్ఘకాలిక వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని హైదరాబాదు నిజాం ఇనిస్టిట్యూషన్ ప్రతినిధి బి. రమేష్, సంతోష్ తెలిపారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆరోగ్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, వెలుగు సిబ్బందితో అవగాహన సదస్సులో మాట్లాడుతూ, మనం తీసుకుంటున్న ఆహారం వల్లే అనేక అనారోగ్య సమస్యలు వస్తున్నాయని, దానికి వైద్య సలహాలు, సూచనలు అవసరమన్నారు. పెయిన్ కిల్లర్స్ వాడటం వలన వచ్చే అనర్థాలు, ఫిజియోథెరపీ ప్రయోజనాలు వివరించారు. నిరంతరం యోగా, వ్యాయామంతోపాటు, ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ భానోజీరావు, సిడిపిఒ ఉషారాణి, వెలుగు ఏపిఎం ఈశ్వరరావు, ఉపాధి హామీ ఎపిఒ కాశి,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్ ఫిర్యాదులపై విచారణ

ఫిర్యాదుదారులను విచారిస్తున్న తహశీల్దార్

ప్రజాశక్తి -కోటవురట్ల : రామచంద్రపాలెం గ్రామంలో ఇటీవల ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో జిల్లా కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదుపై అధికారుల్స్పందన వచ్చింది. మంగళవారం రామచంద్రపాలెం శివారు గ్రామమైన సన్యాసిరాజుపాలెం లో తాహసిల్దార్ తిరుమలబాబు వచ్చి ఫిర్యాదుదారులను విచారించారు. గ్రామస్తుల సమక్షంలో సమగ్ర వివరాలను సేకరించారు. ఫిర్యాదు దారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సమస్యను పరిష్కరిస్తామనిభరోసా ఇచ్చారు, కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు రాంబాబు, తమరాన కన్నబాబు, లాలం మహేష్, ఆర్ ఐ ఊర్ధవరావు, విఆర్ఓ అనూష పాల్గొన్నారు.

మత్తు పదార్థాల జోలికి పోవద్దు

ప్రజాశక్తి-గొలుగొండ : విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని నర్సీపట్నం రూరల్ సిఐ రేవతమ్మ అన్నారు. మంగళవారం గొలుగొండ మండలం కృష్ణదేవిపేట హైస్కూల్ విద్యార్థులకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మత్తు పదార్థాల వల్ల జీవితాలు నాశనం అవుతాయన్నారు. అనంతరం వీడియోలు ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎస్ఐ వై.తారకేశ్వరరావు, సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మిడ్డే కార్మికుల వేతనాలు పెంచాలి

సిఐటియు ఆధ్వర్యాన వినూత్న నిరసన

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్: మధ్యాహ్న భోజన పథకం కార్మికుల వేతనాలు పెంచాలని, మెనూ చార్జీలను పెంచాలని డిమాండ్ చేస్తూ మంగళవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద జిల్లా మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో వినూత్న నిరసన దీక్ష చేపట్టారు.. ఈ సందర్భంగా, యూనియన్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు భవాని, జి మంగ(శ్రీ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌లో భోజన పథకం కార్మికుల వేతనాల పెంపు, మెనూ చార్జీల పెంపు ప్రస్తావన లేకపోవడం బాధాకరమన్నారు. భోజన పథకం కార్మికులపై రాజకీయ వేధింపులు ఆపాలన్నారు. వంట గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. పాఠశాలల్లో రాగి జావ వండినందుకు భోజన కార్మికులకు అదనపు వేతనం చెల్లించాలని లేదంటే, అక్షయపాత్ర సంస్థ రాగిజావ సరఫరా చేయాలన్నారు. బకాయి వేతనాలు, బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోనే అతి తక్కువ వేతనం పొందే మధ్యాహ్న భోజన పథకం కార్మికుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యధోరణి శోచనీయమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం విస్మరించడం అన్యాయమన్నారు. హైస్కూల్ వర్కర్స్‌కు వేతనాలు పెంచాలని, గుర్తింపు కార్డులు, యూనిఫామ్ ఇవ్వాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ ఛార్జీలు పెంచి, విద్యార్థికి రూ.20 చొప్పున చెల్లించాలని, వంట వండేటప్పుడు లేదా వడ్డించేటప్పుడు ప్రమాదానికి గురైతే నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు పి.మణి, యూనియన్ యూనియన్ జిల్లా నాయకులు వరలక్ష్మి, ఆదిలక్ష్మి, వై.ధనలక్ష్మిపి. చిన్నతల్లి పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న మధ్యాహ్న భోజన కార్మికులు

'నమస్తే' పథకంలో నమోదు కావాలి

- సెప్టిక్ ట్యాంక్ కార్మికులకు జివిఎంసి కమిషనర్ సూచన

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : జివిఎంసి పరిధిలోని సెప్టిక్ ట్యాంక్ కార్మికుల జీవన భద్రత, మెరుగైన ఉపాధికి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన 'నమస్తే' పథకంలో తమ పేర్లు నమోదు కావాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ సూచించారు.నగర పరిధిలోని సెప్టిక్ ట్యాంక్ శుభ్రం చేసే కార్మికులకు మెరుగైన జీవన ప్రమాణాల కల్పనకు కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వశాఖ, గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖలు సంయుక్తంగా నిర్వహిస్తున్న నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఎకోసిస్టమ్ (నమస్తే) పథకాన్ని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ రూపొందించిందన్నారు. పూర్తి సమాచారం కొరకు టోల్ ఫ్రీ నంబర్ 1800-42500009కు సంప్రదించాలని సూచించారు.

శ్రమదానంతో పిచ్చిమొక్కల తొలగింపు

స్వచ్ఛందంగా రోడ్డు బాగుచేసుకుంటున్న ఆదివాసీలు

ప్రజాశక్తి -కొత్తకోట : ప్రభుత్వాలు మారినా ఆదివాసీ గిరిజనులకు కష్టాలు తప్పడం లేదు.వీరికి మౌలిక సదుపాయలైన, తాగునీరు, రహదారి, విద్యుత్ వంటి సౌకర్యాలు లేని దుస్థితిలో ఇప్పటికి జీవనం సాగిస్తున్నారు. రావికమతం మండలంలో చీమలపాడు పంచాయతీ శివారు నేరెళ్ళ బంధ గ్రామంలో ఆదివాసీ గిరిజనులు సుమారు 13 కుటుంబాలు గత కొన్నేళ్లుగా జీవనం సాగిస్తున్నా రు. కొండపై ఉన్న ఆ గ్రామానికి సరైన రహదారి సౌకర్యం లేక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పిల్లలు చదువు కునేందుకు సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో వున్న జెడ్. జోగుంపేట గ్రామానికి గుర్రాలపై రాకపోకలు సాగిస్తుంటారు. రహదారికి ఇరు వైపులా తుప్పలు, డొంకలు పెరిగి పోయి పిల్లలు రావడానికి ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో గ్రామస్తులు ఏకమై తుప్పలు, డొంకలు తొలగించి రహదారి బాగుచేసుకుంటున్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కె గోవింద రావు,గిరిజన సంఘ నాయకులు కిల్లో పొట్టిదొర తదితరులు పాల్గొన్నారు..

ఆలయానికి చేరుకున్న పురాతన విగ్రహాలు

చోరీకి గురైన పురాతన పంచలోహ విగ్రహాలు

ప్రజాశక్తి - నర్సీపట్నం టౌన్ : బలిఘటం రాజరాజేశ్వరి సమేత బ్రహ్మ లింగేశ్వర స్వామి ఆలయానికి చెందిన పురాతన విగ్రహాలు ఎట్టకేలకు రెండున్నర దశాబ్దాల తర్వాత చేరుకున్నాయి. బలిఘట్టం బ్రహ్మలింగేశ్వర స్వామి ఆలయానికి సంబంధించి చోళుల కాలం నాటి శివపార్వతుల ఉత్సవ పంచలోహ విగ్రహాలు 1990లో చోరీకి గురయ్యాయి. తర్వాత తాళ్లరేవు ప్రాంతంలో పోలీసులు వాటిని రికవరీ చేసినప్పటికీ, ఆలయానికి అప్పగించకుండా, ట్రెజరీలోనే భద్రపరిచారు. దీంతో ఏటా ఆలయంలో జరిగే శివపార్వతుల కల్యాణంలో వేరే విగ్రహాలు వాడుతూ వచ్చారు. అయితే ఈ సంవత్సరం ఏకాదశి రోజున శివపార్వతుల కళ్యాణంలో ఆనాటి విగ్రహాలనే ఉంచాలని ఉత్సవ కమిటీ పట్టుబట్టిన నేపథ్యంలో దేవాదాయ శాఖ అధికారులు ట్రెజరీ లో ఉన్న పంచలోహ విగ్రహాలను గట్టి బందోబస్తు నడుమ ఆలయానికి చేర్చారు. రెండున్నర దశాబ్దాల తర్వాత పురాతన పంచలోహ విగ్రహాలు ఆలయానికి చేరుకోవడంతో, వాటిని చూసేందుకు స్థానికులు, భక్తులు తరలివచ్చారు. మంగళవారం శివపార్వతుల కళ్యాణంలో ఈ పురాతన విగ్రహాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.

పవర్ లిఫ్టింగ్ పోటీల్లో చెట్టుపల్లి విద్యార్థుల ప్రతిభ

మెడల్స్ సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఢిల్లీలో నిర్వహించే జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు మండలంలోని చెట్టుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారని హెచ్ఎం రామకృష్ణ తెలిపారు. ఎన్‌టిఆర్ కృష్ణా జిల్లా జగ్గయ్యపేట లిటిల్ ఎంజిల్స్ హైస్కూల్‌లో నిర్వహించిన ఒకటవ ఏపీ స్టేట్ సబ్ జూనియర్ సీనియర్ అండ్ మాస్టర్స్ మెన్ అండ్ వుమన్ ఎక్విప్డ్ అనే కీప్డ్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ రాష్ట్రస్థాయి పోటీల్లో పాఠశాలకు చెందిన ఎ. పూర్వజ గోల్డ్, సిల్వర్, సిహెచ్. కావ్య. రెండు సిల్వర్, ఎం.మణి రెండు గోల్డ్, ఎం.అమృతవల్లి గోల్డ్, సిల్వర్, కె .మానస సిల్వర్, ఎం. లక్ష్మీదేవి. రెండు గోల్డ్, జె. అంకిత గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించారన్నారు. బంగారు పతకాలను సాధించిన వారంతా ఢిల్లీలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. కాగా పాఠశాలకు చెందిన. ఎం లక్ష్మీదేవికి సబ్ జూనియర్ విభాగంలో స్ట్రాంగ్ లిఫ్టర్‌గా నిలిచిందని పిఇటి జి.దేవి తెలిపారు. క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను హెచ్ఎం, ఉపాధ్యాయులతోపాటు, స్కూల్ కమిటీ చైర్మన్ అభినందించారు.

చురుగ్గా సిసి రోడ్ల నిర్మాణం

బికె.పల్లిలో జరుగుతున్న సిసి రోడ్డు నిర్మాణం

ప్రజాశక్తి -కోటవురట్ల : కూటమి ప్రభుత్వం ఇటీవల గ్రామ పంచాయతీలకు విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులతో పాటు ఉపాధి హామీ నిధులతో గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి పనులు వేగవంతంగా సాగుతున్నాయి, బికె పల్లి గ్రామంలో రూ.15.60 లక్షల నిధులతో 6 సిసి రోడ్లు పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ లింగన్న నాయుడు మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచనల మేరకు నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ, పారదర్శకతతో పనులు చేస్తున్నట్లు తెలిపారు. పి ఆర్ ఇంజనీరు వర్మ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో మొదటి విడతగా సిసి రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నామని, అదేవిధంగా డ్రైనేజీలకు అంచనాలు రూపొందించినట్లు తెలిపారు,

సూక్ష్మ పోషక యాజమాన్యంతో అధిక దిగుబడి

రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ శాఖాధికారులు

ప్రజాశక్తి- నక్కపల్లి : టమోటా సాగులో సూక్ష్మ పోషక యాజమాన్యం పద్ధతులు పాటించడం వల్ల అధిక దిగుబడి సాధించవచ్చునని వ్యవసాయఅధికారి ఉమా ప్రసాద్, బిసిటి కృషి విజ్ఞాన కేంద్రం సస్యరక్షణ శాస్త్రవేత్త బండి నాగేంద్రప్రసాద్ రైతులకు సూచించారు. మంగళవారం మండలంలోని డొంకాడ గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా టమోటా పంటలను సందర్శించి రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రస్తుతం టమోటా తోటలలో పూత, పిందెగా మారకుండా ఆగిపోయిందని గత నెల రోజులుగా ఇలాంటి పరిస్థితి ఉందని రైతులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. వాతావరణంలో మార్పులతోపాటు కాల్షియం, బోరాన్, మెగ్నీషియం లోపం వల్లే ఇలా జరుగుతోందని, ఆయా సూక్ష్మ పోషకాలను పిచికారి చేసుకోవడం ద్వారా పిందెలో ఎదుగుదల వచ్చి దిగుబడి సాధించవచ్చని రైతులకు సూచించారు టమోటా మొక్కలకు సోకిన ఎండు తెగులు నివారణకు ట్రైకోడెర్మా లేదా సూడోమోనాస్ మందులను వాడాలన్నారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రజిత, సురేంద్ర, కాళీ, అభ్యుదయ రైతులు దివానం, శ్రీనివాస్, నవీన్ పాల్గొన్నారు.

సిసి కెమెరాల పునరుద్ధరణ

- 'ప్రజాశక్తి' కథనానికి స్పందన

ప్రజాశక్తి -కోటవురట్ల : స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో మరమ్మతుకు గురై నిరుపయోగంగా ఉన్న సిసి కెమెరాల దుస్థితిపై 'అలంకారప్రాయంగా నిఘానేత్రం' శీర్షికతో ప్రజాశక్తిలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు తాహసిల్దార్ కార్యాలయంలో గత టిడిపి ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన సిసి కెమెరా నిర్వహణ పర్యవేక్షణ లోపంతో మూలకు చేరింది. దీనిపై సోమవారం వచ్చిన వార్తకు రెవెన్యూ సిబ్బంది స్పందించారు, రికార్డు రూము వద్ద ఏర్పాటుచేసిన సిసి కెమెరాలను బాగు చేయించి, వినియోగంలోకి తెచ్చారు.

రాష్ట్ర బడ్జెట్‌లో రైతాంగానికి మొండిచేయి

-ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి అప్పలరాజు

ప్రజాశక్తి -నక్కపల్లి : రాష్ట్ర బడ్జెట్ రైతాంగానికి తీవ్ర నిరాశ కలిగించిందనిఏపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం అప్పలరాజు అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి కేటాయింపులు పెంచి, రైతులను ఆత్మహత్య నుంచి, అప్పుల భారం నుంచి, వ్యవసాయ ఖర్చులు భారం నుంచి విముక్తి కలిగిస్తుందని ఎదురు చూసినా నిరుత్సాహపడ్డారు.

రాష్ట్రంలో పెట్టుబడి సాయానికి ఏడాదికి రూ.పదివేల కోట్లు అవసరంకాగా, కేవలం నాలుగు వేలకోట్లు కేటాయించడం అత్యంత దారుణమన్నారు. ఈ కేటాయింపులు కూడా ఎప్పటి నుంచి అమలుపరిస్తారో ప్రకటించకపోవడాన్ని బట్టి రైతులను దగా చేసేదిగా పభుత్వ వైఖరి ఉందన్నారు. గతేడాది ఖరీఫ్, రబీ సీజన్లతో బీమా పరిహారం, పెట్టుబడి సాయం కోసం రైతులకు మొండిచేయే మిగలగా, ఈ బడ్జెట్‌లోనూ దానిపై ప్రస్తావన లేదన్నారు వ్యవసాయ అనుబంధ రంగాలకు గతేడాది కంటే రూ.18 వేల కోట్లు తక్కువ కేటాయించారన్నారు. రాష్ట్ర బడ్జెట్ పరిశీలిస్తే సంక్షోభంలో ఉన్న వ్యవసాయరంగం మరింత కూనరిల్లేలా ఉందేగానీ ఎటువంటి ప్రోత్సాహకంగా లేదని ఆవేదన వెలిబుచ్చారు.

ఆయిల్ పామ్ సాగుపై అవగాహన

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలోని లింగందొరపాలెం గ్రామంలో పతాంజలి కంపెనీ, ఉద్యానశాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పతాంజలి కంపెనీ అధికారి వి.పట్టాభి ఆయిల్ పామ్ సాగులో దిగుబడులు పెంచుకునే పద్ధతులు, అంతర పంటల సాగు మెలుకువలు గురించి వివరించారు. ఉద్యానశాఖ అధికారి ఎస్.శిరీష ప్రభుత్వం అందించే మొక్కలు, ఎరువుల సబ్సిడీలు, సూక్ష్మ బిందు సేద్యం గురించి వివరించారు. పతాంజలి మేనేజర్ టి.చంద్రశేఖర్ పంట యాజమాన్య పద్ధతులు, చీడపీడల నివారణపై అవగాహన కల్పించారు.